సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 23 | జనవరి | 2025 | పేజీలు : 21



## టూరిజం ప్యాకేజీలో కోటగుళ్లను సందర్శించేలా మార్పులు

2లో

రాష్ట్ర పర్యాటక యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ అధికారులకు ప్రతిపాదన





26న ముగియనున్న మున్సిపల్ పాలక వర్గాల గడువు

మున్సిపాలిటీలలో స్పెషల్ ఆఫీసర్లుగా ఆర్డీఓలు!

# మున్సిపల్‌లో స్పెషల్ ఆఫీసర్ల పాలన..!

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 22: మున్సిపాలిటీలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన రానుంది. ఈనెల 26న మున్సిపల్ పాలక వర్గాల పదవీ కాలం ముగియనున్నది. ఇప్పటి కిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో వాటిని ప్రత్యేక అధికారుల చేతుల్లో పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. పాలక వర్గాల గడవు ముగిసిన అనంతరం స్పెషల్ ఆఫీసర్లుగా వారికి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించనుంది. ఇందుకోసం సంబంధించి మున్సిపల్‌శాఖ ప్రాథమిక కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. మున్సిపల్ శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. సీఎం రాష్ట్రానికి వచ్చేలోగా అధికారులు ఏర్పాట్లన్ని సిద్ధం చేస్తున్నారు. ఆయన వచ్చిన మిగతా 2లో..

## హలో బీసీ ఛలో వరంగల్ సభను విజయవంతం చేయండి

- మన వాటా మనకు ఇవ్వకుండా మోసం
- బీసీల రిజర్వేషన్ ప్రకటించాలి
- రిజర్వేషన్ ప్రకటిస్తేనే స్థానిక ఎన్నికలు
- మహిళలకు 33 శాతం వాటా ఇవ్వాల్సిందే
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

2లో





4లో

## కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



శ్వేతార్క గణపతి ఆలయంలో

## స్వాతి నక్షత్ర పూజలు

3లో

## ఆటో డ్రైవర్ హత్య

ఇరువురి మధ్య ఘర్షణ కత్తితో దాడి అక్కడికక్కడే మృతి



3లో

# మున్సిపల్‌లో స్పెషల్ ఆఫీసర్ల పాలన

మొదటి పేజీ తరువాయి..

వెంటనే సంబంధిత ఫైల్ పై సంతకం చేయనున్నారు

26న ముగియనున్న పాలక వర్గాల గడువు...

ఈ నెల 26న మున్సిపల్ పాలక వర్గాల గడువు ముగియనుంది. 2020 లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. గడువు ఈనెల 26న ముగుస్తుంది. మరో వైపు ఉమ్మడి జిల్లా కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడగా మరికొన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ అయ్యాయి. ప్రస్తుతం పదవీకాలం ముగుస్తున్న పట్టణ స్థానిక సంస్థలతో పాటుగానే కొత్తగా ఏర్పాటైన వాటికి కలిపి ఎన్నికలు జరగనున్నాయి. పాలక వర్గాల గడువు ముగుస్తున్న మున్సిపాలిటీలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన రానున్నది. అత్యవసర, రెగ్యులర్ జరిగే పనుల న్నింటికి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యేకాధికారులు చర్యలు చేపట్టనున్నారు. కీలక అభివృద్ధి పనులు జరగాలంటే కౌన్సిల్ తీర్మానాలు తప్పని సరి కావడంతో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం పూర్తికాగానే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## హలో బిసి చలో వరంగల్ సభను విజయవంతం చేయండి



వరంగల్ ప్రతినిధి జనవరి22 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగం శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన వాటా ను ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం ఖిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్,సీకేఎం కళాశాల మైదానంలో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొని బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చర్చించారు.రాష్ట్ర జనాభాలో సగం శాతం ఉన్న బీసీలకు కావాలనే అన్యాయం చేస్తూ రిజర్వేషన్లు ప్రకటిస్తలేరని, మనలని మోసం చేస్తూ చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో మనకు రావాల్సిన వాటాను 10 శాతం కూడా లేని కులాలు మన వాళ్ళ దొబ్బుకొని అనుభవిస్తున్నారని వివరించారుఉద్యోగ నియామకాల్లో ఈడబ్ల్యూఎస్ పేరుతో బీసీలకు అన్యాయం జరుగుతుందని, మన బీసీ యువతీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాల న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల ప్రకారం మాత్రమే నియామకాలు చేపట్టే విధంగా బీసీ పోరాటంలో భాగంగా ఉద్యమం చేయాలన్నారు.ఇప్పటికైనా బీసీ బిడ్డలు మేలుకొని న్యాయమైన వాటా కోసం పోరాటం చేసే సాధించుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్ ప్రకటించిన వెంటనే స్థానిక ఎన్నికలకు పోవాలని మహిళలకు 33 శాతం వాటా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రిజర్వేషన్లలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై వాకర్స్ కి అవగాహన కల్పించిన మల్లన్న.ఆరట్స్ సైన్స్ కళాశాల లో ఫిబ్రవరి 2న బీసీ రాజకీయ యుద్ధభేరి హలో బిసి చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు.



# టూరిజం ప్యాకేజీలో కోటగుళ్లను సందర్శించేలా మార్పులు

## రాష్ట్ర పర్యాటక యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ అధికారులకు ప్రతిపాదన



గణపురం,జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను మొదట సందర్శించేలా టూర్ ప్యాకేజీని రూపొందించాలని రాష్ట్ర పర్యాటక యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ అధికారులకు ప్రతిపాదించారు. రెండు రోజుల క్రితం హైదరాబాదులో జరిగిన పర్యాటక, పురవస్తు శాఖ సమావేశంలో ఈ విషయంపై చర్చించినట్లు తెలిసింది. రామప్ప దేవాలయాని కంటే ముందుగా గణపురంలోని కాకతీయుల కోటగుళ్ళు,గణపేశ్వరాలయ సముదాయలను పర్యాటకులు తప్పనిసరిగా సందర్శించే విధంగా ప్యాకేజీ టూర్ ను వెంటనే రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం జనవరి 6న కోటగుళ్ళను అధికారిక పర్యటన లో భాగంగా సందర్శించిన స్మిత సబర్వాల్ ఆలయాల అపురూప శిల్పకళ సౌందర్యాలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది కోటగుళ్ళకు పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. హనుమకొండ వేయి స్తంభాల గుడి, పద్మాక్షి దేవి దేవాలయం, వరంగల్ కోట, పాండవుల గుట్టలు, గణపురం కోటగుళ్లు, అనంతరం రామప్ప దేవాలయం ను సందర్శించే విధంగా టూర్ ప్యాకేజీ ఉండాలని టూర్ ప్యాకేజీ లో కోటగుళ్ళు లేకపోవడం వల్ల రామప్ప దేవాలయాన్ని సందర్శించుకున్న అనంతరం పర్యాటకులు అక్కడి నుంచే



వెనుకకు తిరిగిపోతున్నారని ఈ నేపథ్యంలో కోటగుళ్ల సందర్శనను తప్పనిసరి చేయడం ద్వారా పర్యాటకుల సంఖ్య పెంచవచ్చన్న ఆలోచనకు వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. త్వరలో పర్యటక శాఖ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

# ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ను కలిసిన ఎమ్మెల్సీ తీన్మార్



వరంగల్ ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ లో సరైన వాటా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారనే ఉద్దేశంతో ఫిబ్రవరి 2న ఆరట్స్ కాలేజీలో హలో బీసీ చలో వరంగల్ మహాధర్నా కు వరంగల్ జిల్లా ప్రజలు మద్దతు తెలపాలని జిల్లాలో పర్యటిస్తున్న తీన్మార్ మల్లన్న.అఃదులో భాగంగా బుదవారం జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ను మండి బజార్ లోని తన గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించారు.వరంగల్ జిల్లాలో రాజకీయ పరంగా ప్రతి ఒక్కరికి మీరు సుపరిచితులని ,బలమైన బీసీ బిడ్డగా జిల్లాలో ఉన్న బీసీల కోసం జరుగుతున్న ఉద్యమంలో జిల్లా నుండి సహాయ సహకారాలు కావాలని సారయ్య ను కోరారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన పలు విషయాలను చర్చించారు. అనంతరం సానకూలంగా స్పందించిన సారయ్య బిసి బిడ్డగా నాయొక్క సహకారాలు, మద్దతు బిసిలకు ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 25.వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష, శ్రీమన్ కాంగ్రెస్ నాయకులు ఎండి మస్తాన్, జన్ను శ్యామ్,బండారి సదానందం,ఎండి ఇమ్రాన్,చాగంటి శ్రీనివాస్,వేణు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### శ్వేతార్క గణపతి ఆలయంలో

## స్వాతి నక్షత్ర పూజలు



వరంగల్ లీగల్: జనవరి 22:మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా కాజీపేట విష్ణుపురిలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న ప్రహల్లాద నర్సింహస్వామి వారికి విశేష పంచామృత అభిషేకాలు,పూజలు, పానకాభి షేకాలు, మూల మంత్ర హవనాలు బుధవారం నిర్వహించారు. దేవాలయ ఇంచార్జ్ దేవలపల్లి సదానందం ఆధ్వర్యంలో అర్చకులు రోహిత్ ఉపాధ్యా య, హరి కృష్ణ స్వామి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ భవన్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి స్వాతి నక్షత్రం రోజు విశేష పూజలు,అభిషేకాలు నిర్వహిస్తామని దేవాలయ ఇంచార్జ్ దేవలపల్లి సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గంట సీనమ్మ ,వరికోల్ సాయి, అరుణాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం

### రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్



ఏటూరు నాగారం జనవరి 22మేజర్ న్యూస్ సూర్య : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్ .సిబ్బందితో కలిసి .ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఏటూరు నాగారం గ్రామంలో వాహనదారులకు విద్యార్థులకుయువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. నిబంధన ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివి ల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది. విద్యార్థిని .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ కంటికిరెప్పలా కాపాడుకుంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవారం గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గుండెబోయిన కుమారస్వామి తండ్రి ఐలయ్య ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా ఐలయ్య చిత్రపటానికి





పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అలాగే మండలం లోని కొనాయిమాకుల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు బెంబిరి రవి,మాజీ వార్డు సభ్యులు వరికెల గోపాల్ కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు,సుంకరి శివ,మాజీ సర్పంచ్ లు బోడకుంట్ల ప్రకాశ్,నాగేశ్వర్ రావ్,మండల నాయకులు ముంత రాజయ్య,కొల్పుల కట్టయ్య,యూత్ నాయకులు శ్రీకాంత్,జహీర్ తదితరులు ఉన్నారు.





## ఆటో డ్రైవర్ హత్య

### ఇరువురి మధ్య ఘర్షణ

### కత్తితో దాడి

### అక్కడికక్కడే మృతి

హనుమకొండ, జనవరి 22, మేజర్ న్యూస్: హనుమ కొండ జిల్లా కేంద్రంలోని అదాలత్ సెంటర్ వద్ద పట్టపగలే ఆటో డ్రైవర్ హత్యకు గురయ్యారు. ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య జరిగిన గొడవ చివరికి ఒక ఆటో డ్రైవర్ ప్రాణం తీసింది. బుధవారం పట్టపగలే ఈ సంఘటన హనుమకొండ అదాలత్ సెంటర్ వద్ద చోటు చేసుకుంది. ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య తెలెత్తిన వివాదం కత్తి దాడికి దారి తీసింది. ఈ క్రమంలో కత్తి పోట్ల కు గురై తీవ్ర రక్త స్రావంతో ఆటో డ్రైవర్ నడి రోడ్డు పైన హత్యకు గురయ్యాడు. ఆటో డ్రైవర్లు గొడవ పడుతున్న వీడియో వైరల్ అయ్యాయి. మడికొండ కు చెందిన రాజ్ కుమార్ పై మరో ఆటో డ్రైవర్ కత్తి తో దాడి చేస్తుండగా విడిపిం చేందుకు ఓ వ్యక్తి తీవ్రంగా ప్రయత్నించారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. పట్టపగలే నడిరోడ్డు మీద హత్యకు గురైన వ్యక్తిని ఆటో డ్రైవర్ రాజ్ కుమార్ గా స్థానికులు గుర్తించారు. స్థానికుల సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు ప్రభుత్వం కు వారధి లా సూర్య దిన పత్రిక

### శివమ్ ఉపాధ్యాయ ఏటూరునాగారం ఏ. ఎస్. పి.




ఏటూరునాగారం. జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఎ.ఎస్.పి కార్యాలయంలో ఎటూర్ నాగారం ఆర్సి ఇంచార్జ్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఏ ఎస్ పి శివమ్ ఉపాధ్యాయ చేతుల మీదుగా సూర్య దినపత్రిక వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరే విధంగా తనదైన శైలిలో సూర్య దినపత్రిక వారధిలో పనిచేస్తుందని ఏఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఇంచార్జ్ పెండ్యాల ప్రభాకర్ వాజేడు రిపోర్టర్ సంతోష్ పాల్గొన్నారు.

## కిషోర్ కి నివాళులర్పించిన చల్లా



గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ మొగి లిచెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గణిపాక కిషోర్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కిషోర్ పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.కిషోర్ మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కార్పొరేటర్లు,బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందవద్దు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, జనవరి 22, మేజర్ సూర్య న్యూస్: రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల కింద జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలలో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాటార మండలం కొత్తపల్లి, ధన్వాడ గ్రామాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముఖాముఖి అయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత వార క్రితం నుండి ఆయా పథకాల కింద లబ్ధిదారుల ఎంపికకు నిర్వహించిన సర్వేలో అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు సభలలో చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు.

గతంలో దరఖాస్తు ఇచ్చి జాబితాలో పేర్లు రానివారు ఇప్పుడు దరఖాస్తు లు ఇవ్వచ్చునని స్పష్టం చేశారు. ఆయా పథకాల కింద అర్హులు తప్పిపోకుండా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి లబ్ధి కలిగించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఆయా పథకాలకు నూతనంగా సమర్పించే దరఖాస్తులను పకడ్బందీగా రిజిస్టర్లో నమోదు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు అంతలో చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈనెల 24 వరకు గ్రామసభలు కొనసాగుతాయాన్ని తెలిపారు. పలుచోట గ్రామ సభల్లో ఇంది రమ్మ ఇల్లు




అర్హుల జాబితాలో సొంత ఇల్లు ఉన్న వారిని, ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న వారిని చేర్చాలంటూ మా దృష్టికి తీసుకువచ్చారని అలాంటి వారి పేర్లను గుర్తించి వెంటనే అధికారులు తొలగిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ నరేష్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు






# కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 22, మేజర్ న్యూస్ సూర్య: మీ కుటుంబ క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వాహనదారులకు సూచించారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బైక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీలో పాల్గోన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి





వాహనం నడపాలని, హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలైన వాహనదారుడు మరణిస్తున్నాడని, ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని అన్నారు. మీ మీద అధారపడి జీవిస్తున్న మీ కుటుంబం కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలిపారు. కార్యక్రమములో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్కుమార్, ఎసిపిలు సత్యానారయణ, నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్ ,చంద్రశేకర్తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ



## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

నడి కూడ, జనవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: నిరంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన గ్రామసభ ను నిర్వహించారు. గ్రామ సభ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి రూపొందించిన ముసాయిదా జాబితాలోని పేర్లు చదివి వినిపించారు. గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శి కి లిఖిత పూర్వకంగా తెలియ జేయాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులను అందించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల విషయంలో అర్హులందరికీ తప్పనిసరిగా పథకాలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెంద వద్దన్నారు. ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంతకు



ముందు ఉన్న గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కేటాయించబడి నిర్మాణం పూర్తి కానటువంటి లబ్ధిదారుల ను పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వీకరించిన దరఖాస్తులను సంబంధికత పోర్టల్ లో నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్: గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తులను సంబంధికత పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 26వ తేది నుండి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల వంటి పథకాలకు సంబంధించి అన్ని గ్రామ పంచాయతి లు, మున్సిపల్ వార్డుల్లో ఈ నెల 21 నుండి 24 వరకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామసభలలో దరఖాస్తు దారుల జాబితాలో లేని ప్రజల నుండి దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్వీకరించడం జరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తులను ఏరోజుకారోజు పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రశాంతంగా గ్రామ సభలు నడుస్తున్నాయని, ప్రజల సహకారం అందిస్తున్నారని అభినందించారు.ప్రతి రోజు 4 గంటల వరకు గ్రామసభల నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రేపటి గ్రామ సభల గురించి ముందు రోజే ఆయా గ్రామాలు, మున్సిపల్ విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ,వార్డు సభల్లో చర్చించే ప్రతి అంశాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలి

## సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుక వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామ ,వార్డు సభల్లో చర్చించే ప్రతి అంశాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, అన్ని మండల, వార్డు స్థాయి క్లస్టర్ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,



కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గ్రామ,వార్డు సభల నిర్వహణ ప్రక్రియపై జూమ్ మీట్ (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి విశేషమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేలో సేకరించిన ప్రకారం లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి, వినిపించడం జరుగుతుందని తెలిపారు. ఇది తుది జాబితా కాదని, కేవలం ముసాయిదా నివేదిక మాత్రమేనని అర్హులు గ్రహించాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, అనవసరమైన ఆందోళన చెందవద్దని, ఇంకా ఎవరైనా పేర్లు లేనివారు ఉంటే ఈ గ్రామ,వార్డు సభల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఈ గ్రామ,వార్డు సభలకు హాజరు కాలేకపోతే ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలన్నారు. పూర్తి వివరాలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సభలను మరింత అంకితభావంతో నిర్వహిస్తూ ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్ళాలని, సమస్యాత్మక గ్రామాలు,వార్డుల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ,వార్డు స్థాయిలో సమయానుగుణంగా జరిగేలా చూడాలన్నారు. సభలను ప్రారంభించే ముందు ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి, వినిపించాలని తెలిపారు.హెల్ప్ డెస్క్ ల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు. రైతు భరోసా సర్వే అర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీ-సేవా దరఖాస్తుల జాబితా, సర్వే పరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా, ఇంటి స్థలం



లేని వారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏ ఒక్క జాబితాలో కూడా తప్పులకు తావులేకుండా సరి చూసుకోవాలన్నారు.జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన గ్రామ సభ

## గ్రామ పంచాయతీలో నిర్వహించాలి

ఏటూరునాగారం. జనవరి 22మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు బుధవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో రాజ్యలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రజా పాలనలో గ్రామ సభలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి గ్రామసభ తేదీ 24/1/2025 శుక్రవారం రోజున జరిగే గ్రామసభను గిరిజన భవన్ లో నిర్వహించడానికి అధికారులు నిర్ణయించారు ఒకటో వార్డు నుండి పదో వార్డ్ వరకు గిరిజన భవనం సుమారు నాలుగు కిలోమీటర్లు దూరం ఉంటుంది కాబట్టి ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ కనుక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హై స్కూల్లో గాని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో గానీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామ సభలను నిర్వహిస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కాజా పాష, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, కాళ్ళ రామకృష్ణ, దెపాక శ్రీరామ్, బాసాని శేఖర్ కొండాయి చిన్ని, మాదరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

### దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు

### పరకాల మున్సిపల్ కమిషనర్ కె . సుష్మ



పరకాల, జనవరి 22, మేజర్ న్యూస్, దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ అన్నారు. బుధవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉదయం 10.30 గంటలకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియ అని , అర్హులైన లబ్దిదారులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అన్నారు. దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి ప్రత్యేకంగా వార్డు సభలు జరిగే ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ వార్డు కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, ఆర్ పి జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య, పోరండ్ల సంతోష్, బండి రమాదేవి సారంగపాణి, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, టిపిఎస్ అధికారి ఖురేష్, ఏఈఓ శైలజ, మెప్మా సతీష్, జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




రాయపర్తి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని కొలన్ పల్లి గ్రామంలోనీ గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. ప్రజాపాలన అనేది నిరంతర ప్రక్రియని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మల్సూర్ నాయక్, ఏవో వీరభద్రం, ఏపీఓ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, గజ్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### భూపాలపల్లి డీఎస్పీ ఏ.సంపత్ రావు,

### జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని

### జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్: ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొనీ జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగాజిల్లా కేంద్రంలోని కాటారం రోడ్డులోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్ష యాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని, మర్డర్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపెట పృుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధానీ మాట్లాడుతూ ప్రాణాల కంటే ముఖ్యమైంది ఏది లేదని,రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని, మద్యం తాగి వాహనం నడపొద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా సంధాని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, ఎస్ఐ లు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏఎంవి ఐ సుందర్ లాల్, శ్రీనివాస్, శిక్షణ ఎస్ఐ గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# గడ్డి మందు తాగినవారి ప్రాణాలను కాపాడిన మెడికవర్ క్రిటికల్ కేర్ వైద్య విభాగం




హనుమకొండ, జనవరి 22 ,మేజర్ న్యూస్ సూర్య: అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ, అనుభజ్ఞులైన డాక్టర్స్ కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ లో గడ్డి మందు తాగిన వారిని సరైన సమయంలో తీసుకోని వస్తే ఆధునిక వైద్యం అందిస్తూ వారికీ కొత్త జీవితాన్ని అందిస్తున్నారు. ఇటీవల ఇద్దరు వ్యక్తులు రవి, వెంకన్న, కొన్ని అనివార్య కారణాలు వల్ల 50 ఎంఎల్ పై మోతాదులో గడ్డి మందు తాగినట్టు తెలిపారు.చాలా క్లిష్టమైన పరిస్థితిలో మరియు సృహ తప్పి పడిపోవడం వల్ల కుటుంబసభ్యులు వెంటనే వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొనిరావడం జరిగింది.వైద్య బృందం వెంటనే ఇంట్యూబేషన్ ద్వారా వాయుమార్గం ప్రభావితం కాకుండా చికిత్స అందిస్తూ టాక్సిన్ శోషణను తగ్గించడానికి యాక్టివేటెడ్ చార్కోల్తో గ్యాస్ట్రిక్ లావేజ్ చేయడం జరిగింది. ఇది విషపూరితమైన సందర్భాల్లో టాక్సిన్ శోషణను తగ్గించడానికి ఉపయోగించే ఒక వైద్య విధానం. గ్యాస్ట్రిక్ లావేజ్లో కడుపుని కడగడం మరియు రక్త ప్రవాహంలోకి వాటి శోషణను నిరోధిస్తుంది. హెమోపెర్ఫ్యూజన్ , హిమోడయాలసిస్తో సహా అధునాతన చికిత్స ప్రోటోకాల్ను అందించడం మరో పక్క ఏమైనా అవయవల మీద ప్రభావితం చేస్తాయేమో అని నిరంతరం పర్యవేక్షిస్తూ చికిత్స అందించడం జరిగింది.

అనంతరం పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేయడం జరిగింది. అనంతరం క్రిటికల్ కేర్ వైద్యవిభాగం డాక్టర్స్ మాట్లాడుతూ సరైన సమయంలో 6 గంటల వ్యవధిలోపు కనుక తీసుకొని రాగలిగితే మా వైద్య బృందం హిమోపేర్ఫుషన్ అనే ప్రక్రియ ద్వారా శరీరం మరియు ఇతర అవయవాల మీద విషప్రభావం పడకుండా అన్ని చర్యలు తీసుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ జోగు కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ , డాక్టర్ .లక్ష్మి దీపక్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ , డా.ప్రదీప్ రాజన్న-కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ ,డా.అరుణ్ కుమార్ దర్నా కన్సల్టెంట్ ఫిజీషియన్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఈశ్వర్ చంద్ర ఎంపిక



నెల్లికుదురుజనవరి 22 మేజర్ న్యూస్(సూర్య): మండల కేంద్రం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల 9వ తరగతి విద్యార్థిఈశ్వర్ చంద్ర రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రావు తెలిపారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఏకశిలా ఏంజిల్స్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఒలంపియాడ్,వక్తృత్వ పోటీలనిర్వహణలోఆంగ్ల ఉపాధ్యా యులు పి.యుగంధర్,ఎల్ యుగంధర్,పి నవీన్ కుమార్ ఆధ్వ ర్యంలో ఆదర్శ పాఠశాల నుండి9వ తరగతి విద్యార్థులు అక్కెర ఈశ్వర్ చంద్ర, గండుకాంక్ష,ఎనిమిదవ తరగతి నుండి సింగరం దీక్షిత్ పాల్గొన్నారని ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రావు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో 41 మా ర్కులతో ప్రథమ విజేతగా ఈశ్వర్ చంద్రరాష్ట్రస్థాయికి ఎంపిక య్యాడని ,దీక్షిత్ 39 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడని అన్నారు.ఆదర్శ పాఠశాలలో ఉత్సాహంగా ప్రతిభ పోటీలలో పాల్గొ న్నందుకు విద్యార్థులనుఆత్మీయంగా బహుమతులతో సత్కరిం చారు. ప్రతి విద్యార్థిపోటీ ఏదైనాప్పటికీ ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.

# బీసీలు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

### మండల అధ్యక్షులు ఉప్పలయ్య

### బీసి రాజ్యాధికార సమితి మండల కమిటీ ఎన్నిక



నెల్లికుదురు జనవరి 22 మేజర్ న్యూస్(సూర్య): బీసిలు ఐక్యంగాఉంటే ఎదై నాసాధించవచ్చని బిసి రాజ్యాధికారసమితి మండలఅద్యక్షులు వరిపెల్లి ఉప్ప లయ్యఅన్నారు. మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలోబుధవారం పూర్తిస్థాయి మం డల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఉప్పలయ్య మాట్లాడుతూ మండల కార్యదర్శిగాకొప్పు శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా సింగరం ప్రసాద్,గొల్లపల్లి యాదగిరి,నారబోయిన మల్లయ్య,సహాయకార్యదర్శిబండారు సారంగం,కత్తుల అశోక్ యాదవ్,కోశాధికారిగా వేముల సంపత్,మంచాల వెంకన్నయాదవ్, కార్యవర్గ సభ్యులుగా మామిడాల లోకేష్,తోడుసు ఉపేందర్ లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కుమ్మరి కుంట్ల మౌనేందర్ పాల్గొన్నారు.

## అసలైన నిరుపేదలకులబ్ధి చేకూరాలి

### బిజెపి మండల నాయకులు తోట రమేష్



నెల్లికుదురు జనవరి22 మేజర్ న్యూస్(సూర్య): ప్ర భుత్వం అందించే ఏ సంక్షేమ పథకమైనఅసలైన నిరుపేదలకే చెందాలని బిజెపి మండల నాయకులు తోట రమేష్ అన్నారు. బుధవారం మం డలంలోని నైనాలగ్రామంలోప్రజా పాలనలో భాగంగా ప్రభు త్వం అమలు చేసే కొత్త పథకాలకుఅర్హులనుఎంపిక చేసేందుకు నిర్వ హించిన గ్రామసభనుఅధికారులు నిర్వహించారు.అనంతరం తోట రమేష్ మాట్లాడుతూనిజమైన లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయాలని,రాజకీయాలకు కులమతాలకు అతీతంగాఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిరుపేదలకున్యాయం జరిగేలా పనిచే యాలని అన్నారు.

# పలుగ్రామాల్లో రసాభాసగా గ్రామసభలు

### అధికారులను నిలదీసిన గ్రామస్తులు

### వారిని శాంతింపజేసిన పోలీసులు



స్టేషన్ ఘనపూర్, జనవరి22,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని నమిలిగొండ ,చాగల్లు గ్రామాలలో బుధవారం నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా సాగాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అలాగే జాబ్ కార్డు జాబితాలలోఅర్హులైన వారి పేర్లు రాకపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదేశారు.డివిజన్ కేంద్రంలో నిర్వహించిన గ్రామసభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పంచాయతి కార్యదర్శి లిస్టులో వచ్చిన వారి పేర్లను చదవగా అర్హులైన తమ పేర్లు లిస్టులో రాకపోవడంతో ప్రజలు అధికారులను నిలదీశారు. అధికారులు పొంతన లేని సమాధానం చెప్పడంతో స్టేషన్ ఘనపూర్ కు చెందిన ఓ వ్యక్తి తన వెంట తెచ్చుకున్న దరఖాస్తు ఫారాల కవరును అధికారులపైకి విసిరివేయడం జరిగింది.ఇండ్లు ఉన్నవారిని ఎంపిక చేయడంతో అధికారులపై మండిపడ్డారు.అక్కడే ఉన్నటువంటి సీఐ వేణు పోలీసు సిబ్బందితో కలిసి గ్రామస్తులను శాంతింపజేశారు.





# పాఠశాలలో సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం ప్రారంభించిన కలెక్టర్ ప్రావిణ్య

### విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యావంతులుగా ఎదగాలి

### విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ నోట్ బుక్కులు పంపిణీ చేసిన కలెక్టర్

### తహసిల్దార్ నాగరాజును అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



పరకాల రూరల్ జనవరి 22 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సివి రామన్ సైన్స్ ల్యాబ్ మరియు సావిత్రిబాయి పూలే గ్రంధాలయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరై పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు పంటలు పండించే రైతుల విలువ విద్యార్థులకు తెలివాలని అన్నారు. అనంతరం పాఠశాలలో సివి రామన్. సైన్స్ ల్యాబ్. సావిత్రిబాయి పూలే. గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సైన్స్ ల్యాబ్ మరియు గ్రంథాలయంలో ఉన్న బుక్ లను పరిశీలించారు. విద్యార్థులకు నడికుడ తహసీల్దార్ నాగరాజు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సైన్స్ మెటీరియల్ గ్రంథాలయ పుస్తకాలు స్టేషనరీ కిచెన్ గార్డెన్ లో పండించే ధాన్యం గింజలను మరియు సైన్స్ ల్యాబ్ లో శాస్త్రవేత్తల ఫ్లెక్సీలు 20వేల విలువ చేసే వాటిని అందజేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా సంపత్ రెడ్డి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం మార్క నారాయణ రివాల్వింగ్ టేబుల్ 8200 విలువ చేసేది అందజేయడం జరిగిందని తెలిపారు. దొంతుల శ్రీనివాస్ 2500 విలువ చేసే సీన్స్ కిట్ మెటీరియల్ అందజేయడం జరిగిందని తెలిపారు . అనంతరం నడి కూడ తహసిల్దార్ నాగరాజు పాఠశాల విద్యార్థినికి చదువుల నిమిత్తం మరియు ఉన్నత చదువులకు పూర్తి బాధ్యత నాది అని ఇటీవల హామీ ఇస్తూ విద్యార్థినికి పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేయడం జరిగింది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న తహసిల్దార్ నాగరాజును జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య స్వత గా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు నోటుబుక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం సైన్స్ ప్రయోగాలు చేయాలని, గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని , న్యూస్ పేపర్లు చదవాలని 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని , కిచెన్ గార్డెన్ ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు శ్రమ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువు చదివి విద్యావంతులుగా ఎదిగి మంచి ఉద్యోగాలు సాధించాలని మీ చదువులకు కావలసిన మెటీరియల్ అందిస్తున్న వారి పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పథకాలు అమలు తీరులో ఎలాంటి అపోహలకు తావులేదు

### పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



వర్ధన్నపేట ,జనవరి 22,మేజర్ న్యూస్ సూర: గ్రామసభల్లో సంక్షేమ పథకాలు అమలు తీరులో ఎలాంటి అపోహలకు తావులేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెం,పర్వతగిరి మండలంలోని గోపనపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి లతోపాటు సంబంధిత మండలాల తహసిల్దారులు విజయ సాగర్,వెంకటస్వామి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై ఏర్పాటు చేసిన తీర్మానాన్ని గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలు తీరులో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అర్హులైన రబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఈ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని,ఈ గ్రామ సభలో నమోదు కానీ పేర్లు ఏవైనా ఉన్నట్లయితే వాటిని మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఈ గ్రామసభలో పేర్కొన్నారు.ఈ గ్రామసభలో ఈ నాలుగు సంక్షేమ పథకాలే కాకుండా గ్రామానికి కావలసిన ఏర్పాట్లు, అదేవిధంగా ప్రజల సమస్యలు ఏదైనా ఉన్నట్లయితే వాటిని కూడా ఈ గ్రామసభ ద్వారా మరొక రిజిస్టర్ ఏర్పాటు చేసి అందులో వారి దరఖాస్తులు నమోదు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేందుకు ఈ గ్రామ సభల ద్వారా గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేయడమైనదని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామసభలో ప్రజల అవసరాల నిమిత్తం వ్యవసాయానికి కరెంటు ఇబ్బందిగా ఉన్నందున సబ్ స్టేషన్ కావలసిందిగా గ్రామస్తుల విన్నవించిన విన్నపం మేరకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఎలక్ట్రిసిటీ అధికారులకు ఫోన్ చేసి ఈ ఊరి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం గోపనపల్లిలోని దూడల మల్లికార్జున స్వామి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్స్,జిల్లా పంచాయతీ అధికారి కల్పన,సంబంధిత అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల పేరుతో

# ప్రజలను మరోసారి మభ్యపెడుతుంది



## మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య

తాడ్వాయి జనవరి 22మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. బుధవారం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ ముఖ్య నాయకులు కాక లింగయ్య,దుర్గం రమణయ్య రేగ నర్సయ్యల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో దుర్గం రమణయ్య మాట్లాడుతూ స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు పేరుతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు రైతు భరోసా,రైతు రుణమాఫీ, వృద్ధులకు వికలాంగులకు ఆసరా పింఛన్లు సైతం పెంచకుండా రైతులకు బోనస్ పైసలు కూడా వేయకుండా దళితులకు దళిత బంద్ ఇవ్వకుండా మళ్లీ స్థానిక ఎలక్షన్లలో గెలవడం కోసం గ్రామసభలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాని,రేషన్ కార్డులనే పేర్లతోటి ముందుకొస్తున్నారని ఈ కాంగ్రెస్ మోసపూరిత విధానాలను గ్రామ సభల్లో ఎండగట్టి నిలదీయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. నార్లాపూర్ ఎంపీటీసీ పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు.పత్తి గోపాల్ రెడ్డి అజ్మీరా,రతన్ సింగ్, ఇస్రం కృష్ణంరాజు, నల్ల మొక్క లక్ష్మీ నరసయ్య,ముల్కం సమ్మయ్య, గోపా లపురం సతీష్, సహోదర్,సుభాష్ రెడ్డి,వావిలాల రాజు,చందా సాంబశివరావు నర్సాపూర్ ఎంపీటీసీ పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ. పాయం కన్నయ్య, ముక్తి రామారావు,వట్టం శోభన్ బాబు,మంకిడి రవి,గోగు నరేష్, గుండెబోయిన సుధాకర్,నాలి విద్యాసాగర్,యాప సత్యం. ఈ కార్య క్రమంలో తాడ్వాయి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండుదుల మల్లయ్య ,మండల సమన్వయ కమిటీ సభ్యులు కాక లింగన్న,రేగ నర్సయ్య,రామ సహాయం శ్రీనివాసరెడ్డి ,దిడ్డిమోహన్ రావు, జీడి బాబురావు, గోపనబోయిన కొమరన్న, పాయం నర్సింగరావు, ముంద్రాతి రాజమౌళి, రేగ నరసయ్య, జాజ చంద్రం,పత్తి గోపాల్ రెడ్డి, తో పాటు బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి అశోక్, మొక్క భాస్కర్, కొర్నిబిల్లి శేషగిరిరావు,మాజీ సర్పంచ్ గడ్డం అరుణ,సిద్దబోయిన చిన్నక్క శివరాజ్, ఉప సర్పంచ్ అజ్మీర రతన్ సింగ్, నల్ల మొక్క లక్ష్మి సమ్మయ్య, తాడూరి సుభాష్ రెడ్డి, ఓగలబోయిన సహోదర్, గంగసాని మహేష్, ఎడవెల్లి మధు,ఎనగంటి ప్రవీణ్, కోయిలకుంట్ల ప్రసాద్, ధరావత్ రమేష్, వీరెల్లి రామ్మూర్తి, కొప్పురి వెంకన్న, గోపాలపురం సత్తిష్ చారి, ఎనగంటి శ్రావణ్, ఎనగంటి సూర్య,పాల్గొన్నారు.

# ఎలాంటి అపోహలకు తావు లేకుండా అర్హుల ఎంపిక

## మల్లంపల్లి గ్రామ సభలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



మల్హార్, జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య : ఎలాంటి అపోహలకు తావు లేకుండా అర్హుల ఎంపిక జరుగుతోందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని అన్సాన్ పల్లి, ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూరు, మల్లంపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులతో గ్రామసభలు నిర్వహించారు. మల్లంపల్లి లో నిర్వహించిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ హాజరై మాట్లాడారు. 26 నుండి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందుతున్నారు. అర్హులైన వారందరికీ లబ్ది పొందేందుకు ధరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఎంపిక జరుగుతోందన్నారు.రైతు భరోసా – ఎడ్లపల్లి లో 1 కొండంపేట లో 2 దరఖాస్తులు రాగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు – అన్సాన్ పల్లి లో 60 ఎడ్లపల్లి లో 25 కొండంపేట లో 15 కోయ్యూర్ లో 28 దరఖాస్తులతో పాటు ఇందిరమ్మ ఇండ్లకు – ఎడ్లపల్లి లో 50 కొండంపేట లో 51 కోయ్యూర్ లో 46 మల్లంపల్లి లో 3 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు అలాగే, రేషన్ కార్డులు – అన్సానపల్లి లో 40 ఎడ్లపల్లి లో 51 కొండంపేట లో 38 కోయ్యూర్ లో 55 మల్లంపల్లి లో 14 దరఖాస్తులను స్వీకరించానట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి శ్రీజ, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఏఈఓలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# నేడే ఉచిత కంటి పరీక్షలు సర్జరీ

## పెండ్యాల ప్రభాకర్ చైర్మన్ సాయిబాబా దేవాలయం



ఏటూరునాగారం. జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో హైదరాబా దులోని శంకరా ఐ హాస్పిటల్ రాహుల్ ఐ గేర్ ఏటూరునాగారం సహకారంతో గురువారం రోజున ఉదయం 9గంటల నుండి 1గంట వరకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. కంటి పరీక్షలో సర్జరీ అని తెలిస్తే వెంటనే ప్రత్యేక బస్ లో హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి లో సర్జరీ చేయబడుతుందని ఏ ఒక్కరూ కూడా ఒక్క రూపాయి చెల్లించ వలిసిన అవసరం లేదని ఉచితంగానే కంటి పరీక్ష నిర్వహించి సర్జరీ కూడా ఉచితంగానే చేపిస్తామని చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. ఇప్పటికే రెండు విడతలలో సుమారు 50మంది సాయిబాబా దేవాలయ ఆధ్వర్యంలో ఉచితంగా సర్జరీ చేపించుకొని సంతోషం గా వున్నారని ముచ్చటగా మూడోసారి ప్రజలు కూడా సద్వినియం చేసుకొని కంటి వైద్య శిబిరని విజయవంతం చేయాలనీ అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్



వేలేరు జనవరి 22 సూర్య న్యూస్ : వేలేరు గ్రామనికి చెందిన మోతె జాన్ మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుల సంఘ పెద్దల సమక్షంలో మృతుని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేసారు.జాన్ కుటుంబానికి అండగా ఉంటామని సద్దాంహుస్సేన్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారివెంట యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, సీనియర్ నాయకులు కొండి రాజయ్య, అక్కల శంకర్, కొయ్యడ శ్రీనువాస్, యువనాయకులు కుర్సపెల్లి అజయ్, మోతె శివప్రసాద్, సాయి,గణేష్, సలీం మాలిక్,మరియు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీతాకార్మికునికి తీవ్ర గాయాలు



గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని శాయంపేట హవేలీ గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి సాయిబాబా గౌడ్ సుమారు 3 గంటల సమయంలో శాయంపేట హవేలీ లో వృత్తి రీత్యా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారీ కిందపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి.తోటి గీతాకార్మికులు వెంటనే 108 ఫోన్ చేసి వరంగల్ ఎంజీఎం కు తరలించారు.అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**జాబితాలో పేర్లు లేనివారు గ్రామసభలో దరఖాస్తు ఇవ్వాలి**

**దరఖాస్తుల స్వీకరణ నిరంతరం కొనసాగుతుంది**

**డిఆర్ఓ విజయలక్ష్మి**

గీసుగొండ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీతో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం లబ్ది పొంది ఆర్ధికంగా స్థిర పడాలని వరంగల్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి విజయలక్ష్మి కోరారు. అర్హుల జాబితాలో పేర్లు లేని వారు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.గీసుగొండ మండలం కొనాయమాకుల గ్రామ సభలో డి ఆర్ డి వో కౌసల్య దేవితో కలిసి బుధవారం పాల్గొన్నారు.ఈ సంధర్భంగా డి ఆర్ ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ స్థాయి అధికారులు,మండల స్థాయి అధికారులు దరఖాస్తులును నిరంతరం స్వీకరిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అర్హుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఓ కౌసల్య దేవి మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ వంద రోజుల పనితో ఉపాధి పొందాలని అన్నారు.రెండవ రోజు కొనాయమాకుల, అరెపల్లి, నాదనాయక్ తండ, హర్జ్యా తండ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో అర్హుల జాబితాను చదివి,కొత్త దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.సురేష్, ఎంపిడిఓ వి.కృష్ణవేణి, తహశీల్దార్ యండి రియాజుద్దిన్,ఎంపిఓ ప్రభాకర్,ఏవో హరీ ప్రసాద్ బాబు, వెటర్నరీ డాక్టరు శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్, ఎపివో చంద్రకాంత్, ఎపీయం సురేష్ కుమార్,ఎ యస్ ఓ ఉదయ శ్రీ,అర్ ఐ సాంబయ్య, ఎఈవో లు రజినీ,కావ్య, అఖిల పంచాయితి కార్యదర్శులు హేమలత, స్వప్న, శారద,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడా రంగంలో రాణించాలి

**సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి**

**క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినిని సన్మానించిన గ్రామస్థులు**



వర్ధన్నపేట ,22జనవరి(మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలోనూ రాణించాలని సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన పలు క్రీడా పోటీల్లో రాణించిన ఇల్లంద గ్రామానికి చెందిన జోగుల దీపికను జనజాగృతి వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.దీపిక జఫర్ ఘడ్ లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతోంది.ఇటీవల ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని ప్రతిభ కనబరిచింది.కేసముద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని జట్టుగా రెండోస్థానంలో నిలిచింది.క్రీడాకారిణి దీపికతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న దీపిక తల్లిదండ్రులు జోగుల శారద-భాస్కర్ దంపతులను గ్రామస్థులు సత్కరించారు.భవిష్యత్తులో క్రీడల్లో రాణించేందుకు అన్నివిధాలుగా సహకరిస్తామని చురుగ్గా పాల్గొని గ్రామం పేరు జాతీయ స్థాయిలో నిలబెట్టాలని గ్రామస్థులు ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయపురం కుమారస్వామి,మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి యాకయ్య,గోపి,దూడయ్య, యాదగిరి,జోగుల ఎల్లస్వామి,రాజ్ కుమార్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ లెవెల్ సోషల్ టాలెంట్ టెస్ట్ లో సాయి చరణ్ కు ఆరవ స్థానం

వరంగల్ జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా స్థాయిలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో మూడవ స్థానం సాధించి,స్టేట్ లెవల్ కు సెలెక్ట్ అయిన మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులం ఖిలా వరంగల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పి.సాయి చరణ్ ఆరవ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి విద్యార్థిని ప్రశంసించారు. అందుకు సహకరించిన ఉపాధ్యాయురాలు భూక్య చందనను అభినందించారు. తదనంతరం విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని,మెమెంటోని , ఉపాధ్యాయురాలికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా అన్ని రంగాల్లో ముందుండి విజయపథంలోకి దూసుకు వెళ్లడానికి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ విద్యార్థులు ప్రతి రంగంలో ముందుకు కొనసాగిలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ సురేందర్,డి.డబ్ల్యూ రమణ ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



స్టేషన్ ఘనపూర్, జనవరి22,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే దాదాపు20 మంది కంటి సమస్యలు ఉన్న విద్యార్థిని,విద్యార్థులకు ఆర్బీఎస్ కె టీమ్ స్క్రినింగ్ ద్వారా గుర్తించడం జరిగిందని వైద్య సిబ్బంది బుధవారం తెలిపారు.గుర్తించిన వారినీ జనగామ జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి ఆర్బీఎస్ కె వాహనంలో తీసుకెళ్ళి వారికి కంటి వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి అందులో కొంత మంది పిల్లలను తదుపరి చికిత్స కొరకు హైదరబాద్ కి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పద్మజ ,డాక్టర్ అజయ్ కుమార్, ఫార్మసిస్టు ఆఫ్రీన్,ఏఎన్ఎం మౌనిక , వాహన డ్రైవర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశానికి ధరఖాస్తులకు ఆహ్వానం

ములుగు రూరల్, జనవరి 22 ( మేజర్ న్యూస్ సూర్య) : 2025-26 విద్యాసంత్సరంలో సాంఘీక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్షకోసం ధరఖాస్తులు చేసుకోవాలని జాకారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నర్మదాభాయి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 2వ తేదీలోగా ఆన్లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రన్సిపల్ కోరారు.

## ఎమ్మార్పీస్ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులుగా ఎర్ర శ్రావణ్ కుమార్



వర్ధన్నపేట, 22 జనవరి (మేజర్ న్యూస్ సూర్య): ఎమ్మార్పీస్ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులుగా ఎర్ర శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకల మాదిగ డప్పుల మహాప్రదర్శనను జయప్రదం చేయటంలో భాగంగా ఎర్ర శ్రావణ్ మాదిగను వర్ధన్నపేట టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కొరకై మాదిగ జాతి ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా మాదిగ జాతికి సేవ చేయాలని దృడసంకల్పంతో వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎర్ర శ్రావణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ లో కీలకంగా పనిచేస్తూ హక్కుల సాధనలో భాగంగా మందకృష్ణ మాదిగ పిలుపునందుకొని ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో భాగంగా తన వంతు కర్తవ్యంగా పనిచేస్తానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన మాసాని గోపాల్ మాదిగ,గోలి సుధాకర్ మాదిగ,జిల్లా ధర్మయ్య మాదిగ,ఎర్ర సంతోష్ మాదిగ,సీనపల్లి రాజు మాదిగ, జిల్లా,రాష్ట్ర,మండల నాయకత్వానికి ప్రత్యేక సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి ( జనవరి 22 ) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన సింగారపు రమేష్ రెండో కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటూత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొని చిన్నారిని ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎస్సీ సెల్ నాయకులు బొట్ల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీనివాస్, కంటెం ఏకాంతం, డీలర్ దర్గా స్వామి, వీరితోపాటు రమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓసి త్రీ లోకాపర్ వైర్ దొంగిలించిన ఏడుగురి అరెస్టు

### వివరాలు వెల్లడించిన ఎస్ఐ రేఖ అశోక్




గణపురం జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: పరశురాం పల్లి సమీపంలోని ఓసి త్రీ లో కాపర్ వైర్ దొంగిలించిన ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. బుధవారం గణపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ అశోక్ వివరాలు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కి చెందిన ఏడుగురు వ్యక్తులు రౌతు భరత్,పల్లపు నర్సింహా రావు, కల్లూరి కనకయ్య, రౌతు మల్లేశ్వరి, మక్కల రజిత, రౌతు రమాదేవి బోదాసు చిట్టీ లు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఓసి త్రీ లో దొంగిలించిన కాపర్ వైర్ ను ముక్కలుగా చేసి సంచుల్లో పెట్టుకుని గణపురం బస్టాండుకు చేరుకొని ఇక్కడి నుండి నేరుగా వారి స్వగ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడ్డట్లు తెలిపారు.వారి వద్ద కాపర్ వైరు లభ్యమైనట్లు ఎస్ఐ వివరించారు. వారి వద్ద రూ.40 వేల విలువచేసే నలభై కిలోల కాపర్ వైరు లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ఏడుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## క్రీడలతో దేహ దారుఢ్యం, మనోవికాసం పెరుగుతుంది

### -కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి.సర్వర్ అహమ్మద్ పెండ్యాల సలేంద్రం



వెంకటాపూర్(రామప్ప) జనవరి 22మెజర్ న్యూస్ సూర్య : క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు మనోవికాసానికి దోహదపడతా యని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భాౌగా నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీల్లో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీదేవి పేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు బండి సురేష్, సుధాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమూర్తి, పద్మ, స్వర్ణలత తో పాటు పాటు ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అలాగే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొం దించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాల్లో వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ దీప్తిని, అందుకు సహకరిస్తున్న స్కూల్ ప్రొటెక్షన్ కమిటీని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండ్ల కృష్ణమూర్తి, రామకృష్ణ, ఉపాధ్యాయురాలు పద్మ స్వర్ణలత, సోనాలిక శ్రీ, సబార్డినేట్ కొత్తపెల్లి ఆనందం, స్కావెంజర్ ప్రమీల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం

# ఆందోళన చెందొద్దు

### అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు

### వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్



వర్ధన్నపేట, 22జనవరి(మేజర్ న్యూస్ సూర్య): కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఆందోళన చెందొద్దని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం లు అన్నారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు ,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ది జరుగుతుందన్నారు. గ్రామాల్లో గ్రామసభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభల్లో దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు అని వారు గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చారా అని అన్నారు.రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరుగుతుందని తెలిపారు.దేశంలోనే మొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కి గ్యాస్,ఆరోగ్యశ్రీ ని 5 -10 లక్షలకు పెంచుకున్నామని అన్నారు.రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామని అలాగే ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చామని అన్నారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈ నెలలోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు.ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తిస్తాయని తెలిపారు.గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు ఉంటే అధికారులకు పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.కిందిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల,ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలని కోరారు.

## 4వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




వెంకటాపురం నూగూరు జనవరి 22 సూర్య మేజర్ న్యూస్ : ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు కోరారువెంకటాపురం మండలంలో బుధవారం నాడు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహాసభలలో చర్చించనున్నట్లుగా ఆయన తెలిపారుపేదప్రజలపై భారాలు మోపుతూ మన వైపు దేశంలో మతోన్మాద భావజాలాన్ని పెంపొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మతోన్మాద సమస్యపై పరిష్కారానికి లోతైన చర్చలు ఈ మహాసభలో జరుపుతామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీ స్కీములు అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తుందన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రామసభలలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు కనిపించడం లేదని గ్రామసభలు వద్ద ప్రజలే ఆందోళనకు దిగుతున్న సంఘటన ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్ర మహాసభలకు సిపిఎం అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, బృందాకరత్, విజయ్ రాఘవన్ హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ తోట నాగేశ్వరరావు సాధనపల్లి దేవి బొగటా సాంబి బొగటా విజయకుమార్ డర్రా ఆనందు గుండమల్ల సాగర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**పథకాలు ప్రతీ నిరుపేదకి చేరడం కొరకే గ్రామ సభలు**

**అర్హత ఉండి పేరులేని వారు నిరాశ,నిస్పృహలకు లోను కావద్దు**

**పోచంపల్లి ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే జీఎస్సార్**

రేగొండ,జనవరి 22,మేజర్ న్యూస్(సూర్య): సంక్షేమ పథకాలను అర్హులైన నిజమైన ప్రతీ నిరుపేదకి చేరడం కొరకే గ్రామ సభలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం పోచంపల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు పథకాలు కూడా ఈ నెలాఖరి వరకు అందే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు గ్యాస్ కొరకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆలోచన మేరకు సన్న బియ్యం ప్రతి రేషన్ కార్డు మీద పేదవాళ్లకు ఉగాది నుంచి అందిస్తామని పేర్కొన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించడం జరిగిందని,వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదని, సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్వేత రావు,ఎంపీడీవో వెంకటేశ్వరరావు ,పంచాయతీ కార్యదర్శి జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ,మాజీ ఎంపిటిసి ప్రతాపరెడ్డి,మాజీ సర్పంచ్ రమణారెడ్డి, జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్,బొల్లెపల్లి చంద్ర మొగిలి,పున్నం రవి,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు పథకాలు పకడ్బందీగా అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే గ్రామ సభలు**

**అంకుషాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే జీఎస్సార్**



టేకుమట్ల జనవరి 22 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయినా ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే ఈ గ్రామ సభలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని



తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డు మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదని, సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. అంకుషాపూర్ లో జిల్లా స్థాయి క్రికెట్ విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే.. మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. కాగా, ఈరోజు గ్రామంలో విజేతలకు బహుమతుల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎంపీడీవో పనస అనిత, మండల వ్యవసాయ అధికారి కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పి రెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగంపల్లి కిరణ్ రావు, కనుమరుగుల సంపత్, ఎంపిటిసిల పోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గుని గంటి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, కూర వెంకట రాజి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నూనేటి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు, మాజీ సర్పంచ్ పండుగ శ్రీనివాస్, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఆలయంలో చోరీ



డోర్నకల్ జనవరి 22: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం గుర్రాలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని టేకులతండా ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగింది.ఆలయ అర్చకులు నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి ఆలయ తాళం పగలగొట్టి, ఆంజనేయస్వామి వెండి గధ,వెండి కడియం చోరీ జరిగిందన్నారు.ఆ ఆభరణాలు దాదాపుగా20 తులాల అంచనా ఉందని వారు తెలిపారు.అర్ధరాత్రిఈ దొంగతనం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు..

## డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూర్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- జిల్లా కౌన్సిలర్ గా సి హెచ్ దర్గయ్య**

**- - ముఖ్య అతిధి పాల్గొన్న రాష్ట్ర కౌన్సిలర్ బుధారపు శ్రీనివాస్**





దంతాలపల్లి (తొర్రూరు) జనవరి22(సూర్య మేజర్ న్యూస్) మండల డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి.టి.ఎఫ్) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, పరిశీలకులు డి.టి.ఎఫ్. రాష్ట్రకౌన్సిలర్ బుదారపు శ్రీనివాస్ తెలిపారు. తొర్రూరులో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో మండల అధ్యక్షులు గా పులిపాటి తిరుమలేశు, ప్రధాన కార్యదర్శి గా బొమ్మెర క్రిష్ణ, ఉపాధ్యక్షులు గా యం. రవిందర్, కె. స్వప్న, కార్యదర్శులు గా యస్.శ్రీనివాస్ రెడ్డి, టి. నిర్మల, బి. కుమార్ జిల్లా కౌన్సిలర్ గా సి.హెచ్. దర్గయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్ గా టి. కుమార స్వామి, సభ్యులుగా యం. రవిందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టి. వెంకటేశ్వర్లు, వెంకటాచారి, సాయిలు, బుచ్చి రాములు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ దరగయ్య మాట్లాడుతూ సంగం నాకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా నని అన్నారు .

**-సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల ప్రయోగాలు**

**-మోసపోతే టోల్ ఫ్రీ 1930 కు కాల్ చేయండి**

**-జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 22,మేజర్ న్యూస్ (సూర్య ):
మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ప్రజలకు సూచించారు.ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతల ను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారన్నారు.ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీం, పిరమిడ్,బిట్ కాయిన్స్, వీక్స్ కాయిన్స్,యూ బిట్ కాయిన్స్, యూరిక్స్ కాయిన్స్ మరియు ఇతర కాయిన్స్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుండి డబ్బును దోచేస్తున్నారు.మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం అయిన ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రాం, ట్విట్టర్ అకౌంట్ వినియోగదారులకు కోస్తా ఎర్నింగ్ అప్, పిరమిడ్ స్కీం,అడిదాస్,యమహా మేక్ వేవ్స్, ఎల్ ఎఫ్, ఏల్.,వీసీ కాఫీన్ వంటి పేర్లతో లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్ స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యాడ్ చేస్తారని,వారు అంతకు ముందు పెట్టిన ఇన్వెస్ట్మెంట్,వచ్చిన ప్రాఫిట్ కు సంబంధించిన నకిలీ పత్రాలను గ్రూపు లో షేర్ చేయగా వాటిని నమ్మి మొబైల్ వినియోగ దారులు ఇన్వెస్ట్మెంట్ చేయడం జరుగుతుందని, మొదట చిన్న చిన్న అమౌంట్ కు లాభాలు వెంటనే ఇస్తారని,ఎక్కువ అమౌంట్ పెట్టాక స్పందించరని,అలాగే ఇంకో విధానంలో నెక్స్ట్ లెవెల్ అంటూ ఎక్కువ అమౌంట్ తో ఎక్కువ సంఖ్యలో ఒకరి క్రింద ఒకరిని జాయినింగ్ చేపిస్తూ, శని,ఆదివారా లలో సక్సెస్ మీటింగులు పెడుతూ ఎక్కువ మందిని చేర్పించిన వారిని సత్కరిస్తూ మరింత ఎక్కువ మందిని చేర్పించేలా ప్రోత్సహిస్తారని,
ఎక్కువ సంఖ్యలో ప్రజలు జాయిన్ అయి భారీగా పెట్టుబడులు పెట్టాక ఒకే సారి కంపనీని ఎత్తేస్తారని, ప్రజలు గుర్తుంచుకోవాలి. ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చేయరు.మనల్ని నమ్మించి, మభ్యపెట్టి,వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అని అన్నారు.కాబట్టి ఇలాంటి నేరాల పట్ల,మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి.తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండి. డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడాలి.ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, %షష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ కె.శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వె%శీ%టనే పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ ను కలిసేలా చేసి సంబంధిత బ్యాంకు వారితో మాట్లాడి అమాంట్ ను హోల్డింగ్ చేపించడం,గ్రామాలలో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# వరికోల్ గ్రామసభలో ఫ్లెక్సీ రగడ



**ఎమ్మెల్సీ ఫోటో లేదంటూ ఫ్లెక్సీ తొలగించిన బిఆర్ఎస్ నేతలు**

**కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతల మధ్య గ్రామ సభలో రచ్చ రచ్చ**

**ఇరువర్గాలను శాంతింపజేసి ఫ్లెక్సీ తిరిగి కట్టించిన సీఐ క్రాంతికుమార్**

పరకాల రూరల్ జనవరి 22 మేజర్ న్యూస్: నడికుడ మండలం వరికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సభ మొదలు కాకముందే గ్రామసభ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వరికోల్ గ్రామ ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫోటో ఎందుకు లేదంటూ కొందరు గ్రామంలోని బి ఆర్ ఎస్ నేతలు ఫ్లెక్సీని తొలగించడం జరిగింది. ఫ్లెక్సీ తొలగించడంతో బి ఆర్ ఎస్ %డ% కాంగ్రెస్ నేతలు గ్రామ సభ లో అధికారుల సాక్షిగా మాటల వర్షం కురిపించుకున్నారు. పదవిలో ఉన్న ఎమ్మెల్సీ ఫోటో ఎందుకు ఉండదంటూ బి ఆర్ ఎస్ నేతలు దేనికైనా రెడీ అంటూ రచ్చకెక్కారు. పరకాల సిఐ క్రాంతి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఇరువర్గాలను బుజ్జగించి తొలగించిన ఫ్లెక్సీ ని గ్రామ సభలో కట్టించి గ్రామసభ అధికారులు గ్రామస్తుల సమక్షంలో సజావుగా జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామసభ పూర్తి కావడంతో గ్రామస్తులు ఊపిరిపించుకున్నారు. వరి కోల్ గ్రామంలో ఇరువర్గాలనేతలు ఎలాంటి అల్లర్లు లేకుండా ఉండాలని కక్ష సాధింపులతో కక్షలు పెంచుకొని ప్రవర్తించకూడదని సిఐ క్రాంతికుమార్ ఇరు వర్గాలకు తెలిపారు..

# దక్షిణ మధ్య రైల్వే కాజీపేట రైల్వే స్టేడియంలో నిర్వహిస్తున్న రైల్వే ఉద్యోగస్తుల క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన ఆర్ డి ఎం జట్టు



కాజీపేట జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో భాగంగా ఆర్.డి.ఎమ్ జట్టు మరియు రైల్వే ఇన్స్టిట్యూట్ జట్టు ల మధ్య పోటీని ప్రారంభించడానికి ముఖ్య అతిధులుగా దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని, మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసమే కాకుండా... మన బాల్యస్మృతులను గుర్తు చేస్తుందని! అదేవిదంగా... శారీరక వ్యాయామంగా తొద్పడి ఆరోగ్యంగా ఉండడానికి తొడ్పాటుగా ఉంటుందని, రైల్వే ఉద్యోగులు నిరంతరం విధినిర్వహణ, కలిసమయాలలో కుటుంబం పరంగా పనులలో తీరికలేకుండా ఉంటారని కానీ మీకు సెలవు దినాలలో కనీసం రెండు గంటలైన క్రీడలకు సమయాన్ని కేటాయిస్తే ఎన్నో ఆరోగ్య సమస్యలకు పులిస్టాప్ పెట్టొచ్చని తెలిపారు. తదనంతరం టాస్ వేసి క్రీడను ప్రారంభించగా ఇందలో ఆర్.డి.ఎమ్ జట్టు 14 ఓవర్లలో 150 పరుగులు చేయగా సెకండ్ బ్యాటింగ్ చేసిన ఇన్స్టిట్యూట్ జట్టు 14 ఓవర్లలో 91 పరుగులు చేయగా ఆర్.డి.ఎమ్ జట్టు విజయం సాధించింది. తదనంతరం మధ్యాహ్నం నిర్వహించిన లోకల్ జట్టు మరియు ఇంజనీరింగ్ జట్టు మధ్యలో పోటీలను ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ %ు% జనగామ జిల్లా అత్లేటిక్స్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ విచ్చేసి, క్రీడలను ప్రారంభించి క్రీడలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని క్రీడా మైదానాలలో కొత్త క్రీడాకారులతో పరిచయాలు ఏర్పడుతాయని అదేవిదంగా, ఈ ఆధునిక యుగంలో క్రీడలకు ప్రాధాన్యత తగ్గింది. కానీ, దక్షిణ మధ్య రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటీ సభ్యులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైల్వే ఉద్యోగులకు ఇండోర్ క్రీడలు, మరియు క్రికెట్ క్రీడలను ఆడించడం అభినందనీయమని, అదేవిదంగా... రాబోయే రోజులలో మా రెడ్ క్రాస్ సొసైటీ నుండి రైల్వే ఉద్యోగులకు ఎలాంటి అవసరాలు వచ్చినా వారికీ తొడ్పాటుగా ఉంటానని తెలిపారు, తదనంతరం ఇరు జట్టుల మధ్య టాస్ వేసి క్రికెట్ క్రిడను ప్రారంభించారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన లోకో 11జట్టు 14 ఓవర్లకు గాను 146 పరుగులు చేయగా... తదనంతరం ఆడిన ఇంజనీరింగ్ జట్టు 14 ఓవర్లకు గాను 8 వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేయగా లోకో 11 జట్టు, ఇంజనీరింగ్ జట్టు పైన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటీ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎమ్. రాజయ్య, కోశాధికారి గిరిమెట్ల రాజేశ్వరరావు, కల్చరల్ విభాగాల ఇన్చార్జి ధారావత్ రఘు, క్రికెట్ క్రీడల విభాగం ఇన్చార్జి పి. ప్రశాంత్, కమిటీ సభ్యులు ఎస్. ప్రవీణ్, పి. రవి కిరణ్, సుంచు ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలతో యు.ఎస్.ఏ లోని ఫార్మసి కళాశాలతో ఎం.ఓ.యు.







హసన్పర్తి, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య) . హనుమకొండ విద్యానగర్ లోని సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల యు.ఎస్.ఎ లోని న్యూయార్క్ లో గల అల్బానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్ తో బుధవారం అవగాహన ఒప్పందం ఎం.ఓ.యు పై సంతకం చేయడం జరిగిందని కళాశాల చైర్మన్ టి జైపాల్ రెడ్డి తెలిపారు టీ. జయపాల్ రెడ్డి (ఛైర్మన్), ప్రొఫెసర్ టోయిన్ టోఫాడే, ప్రెసిడెంట్, అల్బానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్, (యు.ఎస్.ఎ) డాక్టర్. డి. రాజేశ్రీ (ప్రిన్సిపల్) డాక్టర్ ప్రవీణ్ దేవానందన్ (హెచ్ ఓ డి) ఫార్మసీ ప్రాక్టీస్‌ల సమక్షంలో అధికారికంగా ఎంఓయు పై సంతకం చేసారు. పరస్పర అవగాహన, అభ్యాస-ఆధారిత విద్య, పరిశోధన, జ్ఞాన మార్పిడిలో పరస్పర అవగాహన, శ్రేష్ఠతను ప్రోత్సహించడం, తద్వారా అభివృద్ధి చేయబడిన పరిశోధన, జ్ఞానం ప్రాంతీయ, జాతీయాలలో తదుపరి పరిశోధన మరియు దాని అప్లికేషన్ కోసం ఉపయోగించబడుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో అదనంగా కళాశాలలు విభిన్న సంస్కృతులను బాగా అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంద న్నారు. ఇది ఇతర దేశాలలో మరింత విజయవంతంగా ప్రచారం చేయడంలో వారికి సహాయపడుతుంది. ఈ ఒప్పందాలు విద్యార్థి మరియు అధ్యాపకుల మార్పిడి, ఉమ్మడి విద్యా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పరిశోధన సహకారాలను సులభతరం చేయగలవు. అప్పుడు అల్బానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్ న్యూయార్క్ గురించి పరిచయం చేశారు. 1881లో స్థాపించబడిన, అల్బానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్ అనేది సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తరువాతి తరం నాయకులకు అవగాహన కల్పించడానికి అంకితమైన ఒక ప్రైవేట్, స్వతంత్ర కళాశాల. ఏసిపిహెచ్ ఎస్ ఆన్‌లైన్ మాస్టర్ ఆఫ్ బయోమెడికల్ సైన్సెస్, మాస్టర్ ఆఫ్ బయోమెడికల్ టెక్నాలజీ ప్రోగ్రామ్‌లతో సహా 17 అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్, డాక్టరేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు. తెలంగాణలోని ఆల్బానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీతో ఇటువంటి ఎంఓయు సంతకం చేసిన ఏకైక సంస్థ సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల అని తెలిపారు. అనంతరం కళాశాల చైర్మన్ టి. జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గుణాభివృద్ధితో పాటు విద్యపై అవగాహన, నాయకత్వ నాణ్యత గురించి తెలుసుకోవలసిన విలువైన అంశాల గురించి మాట్లాడారు. అనంతరం యుఎస్ఎ అల్బానీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అండ్ హెల్త్ సైన్సెస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టోయిన్ టోఫాడే స్వీకరించారు. ఆమె ఆరోగ్యకరమైన మెంటర్, మెంటీ సంబంధాన్ని కొనసాగించడం ద్వారా అధ్యాపకులు విద్యార్థి సంబంధాల అభివృద్ధి గురించి మాట్లాడారు. ఒకరు అనుసరించే వృత్తిని ప్రేమించమని సలహా ఇచ్చారు. ది స్టాక్ ఫ్యామిలీ సెంటర్ ఫర్ బయోఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ లో తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకుంటున్న వాటిని విస్తరింపజేయడానికి విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయి. అల్బానీ యొక్క సౌత్ ఎండ్ పరిసరాల్లో అసమానతలు. అనంతరం కెవిన్ బెన్ లారెన్స్, డైరెక్టర్ ఎఫ్ఐపి ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కూడా తన జీవిత అనుభవాలు, విజయాలు జీవిత సంఘటనలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన పోలీస్ క్రీడోత్సవాలు

### -హెూరా హెూరిగా క్రీడలు







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 22,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ నెత్రుత్వంలోమహబూబాబాద్ జిల్లా పోలీస్ అన్యూవల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025 రెండవ రోజు అదే జోరుతో కనసాగింది.

జిల్లా పోలీసుల మధ్య క్రికెట్, కబ్బాడి, వాలీబాల్, లాంగ్ జంప్, షాట్ పుట్, 400, 1500,5కమ్ పరుగు పందెం, చెస్, క్యారెమ్స్, మొదలగు అన్ని నిర్వహించారు.హెూరా హెూరిగా క్రీడలు జరిగాయి. గురువారం క్రికెట్, వాలీబాల్, కబ్బాడి ఇతర అంశాలలో ఫైనల్ పోటీలు నిర్వహించి సాయంత్రం క్లోసింగ్ సర్మనీ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు విశిష్ట అతిధి డి ఎఫ్ ఓ విశాల్ చేతుల మీదుగా క్రీడాలో గెలుపొందిన వారికీ బహుమతులు ప్రధానోత్సవం ఉంటుంది.

## మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన జంగా రాఘవరెడ్డి



కాజిపేట జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గల కొండపర్తి, అమ్మవారి పేట గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. ఆ సమయంలో జంగా రాఘవరెడ్డి ఢిల్లీలో జరిగిన కోకో ప్రపంచ కప్పు పోటీలకు వెళ్లిన కారణంగా వారికి పార్థివదేహాలను చూడడం కుదరలేదు. గనుక, ఢిల్లీ నుంచి వచ్చిన మరునాడు కార్యకర్తల మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సెట్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మరణించిన కార్యకర్తలు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, వారికి కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మరమ్మత్తులు ప్రారంభం**

**- యువజన నాయకులు బుర్ర నవీన్ యాదవ్**



మరిపెడ,జనవరి 22,మేజర్ న్యూస్(సూర్య):పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే అని వీరారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బుర్ర నవీన్ యాదవ్ అన్నారు.బుధవారం మరిపెడ మండలం వీరారం గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల మరమ్మత్తులు పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతూనే మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలమని వారి జీవితాలు బాగుపడాలని డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల మరమ్మతుకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషి చేస్తున్నారు అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క గవర్నమెంట్ స్కూల్ కు కనీస మరమ్మతులు కూడా చేయలేదన్నారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఎస్డిఎఫ్ ఫౌండ్స్ లో భాగంగా జడ్పీఎస్ఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా స్కూల్ స్థలదాతలు మరియు గ్రామ పెద్దలచే చర్చించి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దేహంగా ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి,స్కూల్ స్థలదాత నరేందర్ రెడ్డి, మంగీలాల్ నాయక్,భావుసింగ్ నాయక్,గోపి,గ్రామ పార్టీ నాయకులు సోమేశ్వరరావు, జెట్టి రాములు,బుర్ర యాదగిరి,బుర్ర వెంకన్న, లింగమల్లు,బల్లెం మహేష్, ఆరేపుల లింగయ్య,మునేష్, వినోద్, చంద్రయ్య, సైదులు, రామచంద్రనాయక్,హరి సింగ్ నాయక్,రమేష్ నాయక్,నగేష్,రవి,పార్టీ నాయకులు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..



పరకాల రూరల్ జనవరి 22 మేజర్ న్యూస్: నడికుడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గూడెం శంకరయ్య తల్లి గూడెం నర్సవ్వ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా నడికుడ మండలం చౌటుపర్తి గ్రామంలో ఆమె దశదిన ఖర్మలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శంకరయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి మండల వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి గణపతి రెడ్డి వెంకటేశ్వరరావు నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 43వ డివిజన్ లో ప్రజాపాలన కార్యక్రమం

వరంగల్ ప్రతినిధి జనవరి22 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించాలనే ఉద్దేశం లో భాగంగా ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్,ప్రజాపాలన కు ముఖ్య అతిథిగా అర్డీవో సత్య పాల్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు లు అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేసి చేస్తారన్నారు.ఒక వేళ లీస్ట్ లో అర్హులైన వారి పేరు లేకుంటే అధైర్యపడవద్దని ప్రజాపాలన లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దలఖాస్తుల అనంతరం సంబంధిత అధికారులు దరఖాస్తులను పునఃపరిశీలన చేసి అర్హులైన ప్రతి ఒక్కరిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగేశ్వరరావు,ప్రజా పాలన క్లస్టర్ ఆఫీసర్ ఏం డి కాజా షరీఫ్,మామునూరు సీఐ రమేష్,ప్రజా పాలన ఇంచార్జ్ ఎండి గఫూర్,ఏ ఈ ఓ సత్య ప్రకాష్,బిల్ కలెక్టర్ సారయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు



చింత ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంట సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు వడ్డేపల్లి ప్రకాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క కొమురెల్లి, యాదవ్ రాష్ట్ర చేనేత కార్యదర్శి ఊరుకొండ నాగేష్,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కలకోట్ల రవీందర్ టిఎల్ఎఫ్ ఆర్పీ మన్నె మంజుల మున్సిపల్ జవాన్లు ఆర్పీలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7ను చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి





## వర్గీకరణ జాతి లక్ష్యం గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ

కొత్తగూడ, జనవరి 22 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 07 తారీఖు జరిగే లక్ష డప్పు లు వెయ్యి గొంతులు కార్యక్రమానికి విజయవంతం చేయడం కొరకు కొత్తగూడ గంగారం మండలాల ఉమ్మడి సన్నాహక సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకుడు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ వచ్చి మాట్లాడుతూ ఫిబ్రవరి 07 తారీఖున చలో హైదరాబాద్ ను విజయవంతం చేయుట కొరకై ప్రతి ఒక్క కార్యకర్త గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు మాదిగలను కూడగట్టి ఎస్సీ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణ సాధించేవరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు నాయకురాలు శ్రమించి జిల్లాలో అత్యధిక మెజార్టీతో లక్ష డప్పు లు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత జిల్లా నాయకత్వానికి ఉన్నదని ఫిబ్రవరి 07న మహెూత్తరమైన ప్రదర్శన చేసి మనకు కావాల్సిన హక్కులను సాధించుకోవాల్సిన బాధ్యత మాదిగ జాతికి ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ , ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు కందిపాటి బిక్షపతి మాదిగసీనియర్ నాయకులు మచ్చ సూరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తాళ్లపల్లి ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మిడతపల్లి విక్రమ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కొత్తగూడ మండల మాదిగయువసేన అధ్యక్షుడు మచ్చ రవి మాదిగ కొత్తగూడెం మండల మాజీ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కేదాస్ ప్రసాద్ మాదిగ కొత్తగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుడెల్లి రవి మాదిగ మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇస్తాము : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని 62వ డివిజన్ కి సంబంధించిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజా పాలన వార్డు సభను ఏర్పాటు చేయడమైనది. ఈ సభ విష్ణుపురి లోని మంచినీళ్ల ట్యాంక్ ఆవరణలో 62వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై ఇంద్రమ్మ ఇళ్ల గురించి దరఖాస్తు చేసుకున్న వారిలో దర్యాప్తు ప్రక్రియను పూర్తి చేసుకుని అర్హులైన లబ్ధిదారులను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలలో హామీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ మీద రాయితీ ఇప్పటికే అమలులో ఉన్నది. ఇప్పుడు ఇందిరమ్మా ఇళ్లను, రేషన్ కార్డులను త్వరలో ఇవ్వబోతున్నాము అని, రానున్న రోజులలో మీకు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వారన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇళ్ళను ఇప్పిస్తాము రేషన్ కార్డులను ఇప్పిస్తామని దళారులు మీకు నేరుగా గాని ఫోన్ ద్వారా గాని సంప్రదించి ఏ విధమైనటువంటి రుసుమును మిమ్ములను అడిగితే ఎట్టి పరిస్థితులలో మీరు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదు. ప్రభుత్వ అధికారులు యంత్రాంగం అర్హులను ఎంపిక చేసి వారికి ఫలాలను అందిస్తుంది. అంతేగాని బంగాళాలు ఉండి కూడా ఇందిరమ్మ ఇండ్ల కోసం




దరఖాస్తు చేసుకోవద్దని, పేదలకు అందవలసిన సదుపాయాలను పేదలకే అందించే విధంగా ఉన్నతమైన స్థితిలో ఉన్న ప్రజలు సహకరించాలని, ఇందిరమ్మ ఇల్లే కానీ, రేషన్ కార్డులే కానీ, అర్హులైన వారికి లిస్టులో తమ పేర్లు లేకపోతే చింతించవలసిన అవసరం లేదని. ఎవరైనా ఇంకా దరఖాస్తు చేసుకునే వారు ఉంటే కాజీపేట సర్కిల్ ఆఫీసులో దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు.

## ఏజెన్సీలో నిర్మాణాలు నిలిపివేయాలి

**తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



నర్సంపేట, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):రాజుపేట గ్రామం పంచాయతీ పరిధిలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా చేసిన అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు తేజావత్ వాసు నాయక్ . నర్సంపేట మండలంలోని ఏజెన్సీ గ్రామమైన రాజుపేట శివారు భూములను గిరిజనేతరులు ఏజెన్సీ చట్టాలు 1/70, మరియు పిసా చట్టం నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెంచర్లు, కమర్షియల్ బిల్డింగులు ,ఇటుక బట్టిలు నడుపుతున్నారు.ఏజెన్సీ చట్టంలో ఏజెన్సీ భూములపై సర్వహక్కులు గిరిజనులకే ఉంటుంది కానీ రాజుపేట ఏజెన్సీ గ్రామంలో మాత్రం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఇంటి నిర్మాణాలకు,ఇటుక బట్టీలులకు వెంచర్ల కు అధికారులు సహకారం అందిస్తున్నారు.ఇది చట్టానికి వ్యతిరేకం తక్షణమే గిరిజనేతరులు నిర్మాణం చేసినటువంటి కమర్షియల్ బిల్డింగ్ లను ఇటుక బట్టిలను , వెంచర్లను తక్షణమే తొలగించాలని బుదవారం రోజున ఆర్ డి ఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు వాసు నాయక్, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో నిబంధనలు 244(1) లను వ్యతిరేకంగా అధికారులు ఏజెన్సీ భూములను గిరిజనేతరులకు అప్పజెప్పి చేతులు దులుపుకుంటున్నారు అని తక్షణమే దీనిపై ఐటిడిఏ ఎటూర్ నాగారం పి ఓ సమగ్ర విచారణ జరిపి అక్రమ ఇటుక బట్టిలను, వెంచర్లను సీజ్ చేసి,ఇప్పటివరకు జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాంకుడోత్ రాజు నాయక్ , ధరావత్ సుభాష్ నాయక్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు బహూకరణ.

**రాజీవ్ గాంధీ యూత్ సభ్యులు గౌని యాదగిరి, నిమ్మల శ్రీను.**



నర్సింహులపేట,జనవరి22 సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు రాజీవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 కుర్చీలను బహుకరించారు.ఈ సందర్భంగా రాజీవ్ యూత్ అధ్యక్షుడు దోమల యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని గ్రామానికి,మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు కాస యాకయ్య,గౌని యాదగిరి,నిమ్మల శీను తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు అర్హులకే చెందాలి





**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

ధర్మసాగర్ జనవరి 22 (మేజర్ న్యూస్)బీ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. :హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సిపిఐ ధర్మసాగర్ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక బుధవారం కర్ర రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతుబంధు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఇల్లు వచ్చిన వారికి మళ్ళీ ఇండ్లు లిస్టులో పేర్లు వచ్చాయని ప్రతి గ్రామంలో విమర్శలు ఉన్నందున వెంటనే రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భారత స్వతంత్రాన్ని గుర్తించం అయోధ్య రామాలయాన్ని నిర్మించిన నుండే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్ చెప్పడం భారత ప్రజలను అవమాన పరచడంలో ఒక భాగం అని అన్నారు.

భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ గారిని అవమానకరంగా భారత హెూం మంత్రి అమిత్ షా ఈ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం బాధాకరం అన్నారు.రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభల ద్వారా కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ గృహాలు. ధరణి తదితర అంశాల పైన అరులైన వారిని గుర్తించి అందించదుకే చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్లు 57 సంవత్సరాల వయస్సున్న వారికి అందించాలనీ కోరారు.ఈ సమావేశంలో ధర్మసాగర్ గ్రామ శాఖ కార్యదర్శి చిలుక బాబు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి ,నాయకులు మాలోతూ శంకర్ నాయక్ ,బట్టు మల్లయ్య, కొట్టే వెంకటేష్ ,కొట్టే ప్రభాకర్, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో పాత్రికేయులకు సహాయం చేయండి

**-ఎమ్మెల్యే లు పెద్దమనుసుతో జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి**

**-టియుడబ్ల్యూజే(ఐజేయు)**

**జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 22,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పెద్దమనుసుతో సహకరించాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు. మహబూబాబాద్ జిల్లాలో ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు ఉన్నాయని.., మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లు తమ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండలాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లుఆ..మండలంలోని వేరు.., వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ..గ్రామంలోనైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి, రెండుగృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలనిటియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఎమ్మెల్యే లను, అధికారులను కోరారు. మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, సమాచారప్రసారశాఖల మంత్రి కూడా అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ.. అంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్ట్ ల న్యాయమైన డిమాండ్ నెరవేర్చే విధంగా సూచన చేయాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు.

# బోడగుట్ట తండాలో వైద్యశిబిరం




కేసముద్రం,జనవరి 22, మేజర్స్ న్యూస్ (సూర్య):మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆర్.బి ఎస్ కె ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంద్భంగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. పుట్టుకతో వచ్చిన లోపాలు, పోషకాహార లోపాలు, పెరుగుదలలో లోపాలు, ట్రాన్స్ లైటీస్, సీజనల్ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని గుర్తించి పీహెచ్ సి కేసముద్రం,డైక్ సెంటర్ మహబుబాబాద్ కి వైద్యం కోసం పంపించారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్లు కందుల శివరాం,డొంక సుభాషిణి ,ఫార్మ సిస్టు : సునిల్, సిబ్బంది కె. సుమలత, హెచ్ఎం డి. వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, అంగన్ వాడీ టీచర్ గుగులోతు నీల తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పొందిన అటవీ హక్కుల పత్రాలు..?

## భూమి లేకున్నా, సాగు చేయకున్నా పట్టాలు జారీ..?

## రైతుబంధు డబ్బులు స్వాహా..

## జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన మాజీ వార్డు సభ్యుడు వాంకుడోత్ రవి...



కేసముద్రం,జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ధన్నసరి శివారు కంపార్ట్మెంట్ నెంబరు 1183లో పోడు రైతులకు 2024లో జారీ చేసిన అటవీహక్కుల పత్రాల (ఆర్ ఓ ఎఫ్ ఆర్)ల్లో అనేక అవకతవకలు జరిగాయని సబ్ స్టేషన్ తండాకు చెందిన మాజీ వార్డు సభ్యుడు వాంకుడోత్ రవి ఆరోపించారు. ఈ విషయమై మహబూబా బాద్ జిల్లా కలెక్టర్, జిల్లా అటవీశాఖాధికారి, అటవీశాఖ రేంజ్ అధికారి, కేసముద్రం మండల తహసిల్దార్,ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాంకుడోత్ రవి మాట్లాడుతూ ధన్నసరి శివారులో సుమారు 50 మంది వరకు ఎలాంటి భూమి లేకుండా, సాగు చేయకున్నా సుమారు 60 ఎకరాల వరకు వ్యవసాయం చేయకున్నప్పటికీ, ఎక్కడా,ఎలాంటి భూమి లేకున్నప్పటికీ కొంతమంది వ్యక్తులు కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ లను ఇచ్చి అటవీహక్కు పత్రాలను పొందారని ఆరోపించారు.

ఇలా అక్రమంగా అటవీహక్కు పత్రాలను పొందిన 40 నుంచి 50 మంది వరకు ఉన్నారని తెలిపారు. ఒక్కొక్కరికి హక్కుపత్రాలను కనీసం 3 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు నమోదు చేయించుకున్నారని రవి చేసిన ఫిర్యాదులో ఆరోపించారు.ఒకే ఇంట్లో ఇద్దరికి భూమి లేకు న్నప్పటికీ హక్కు పత్రాలను పొందారని, అక్రమంగా పొందిన ఈ అటవీహక్కు పత్రాలతో రైతుబంధు, రైతు బీమా పథకాలను పొందుతూ బ్యాంకుల్లో పంట రుణాలను తీసుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని రవి ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి సదరు అటవీహక్కు పత్రాలను (ఆర్ ఓ ఎఫ్ ఆర్ ) రద్దు చేసి అక్రమంగా పొందిన వారి నుండి రైతుబంధు, బ్యాంకు రుణాలను రికవరీ చేయాలని రవి అధికారులను కోరారు.

## ఎంఈఓ కాలేరు యాదగిరి చేతుల మీదుగా చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ



కేసముద్రం,జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్ లో గల అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారులకు బుధవారం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి చేతుల మీదుగా యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దేవ్ సింగ్, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్ లలిత, ఆయా లావణ్య తోపాటు పలువురు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని నిరుపేదల కళ్ళలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం








ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

గూడూరు జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య ): రాష్ట్రంలో ఉన్న నిరుపేదల కళ్ళలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు బుధవారం రోజున మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గూడూరు మండలానికి చెందిన (34) మంది లబ్ధిదారులకు రూ 3,403,944/- విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళి నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని , రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు, గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి




పారదర్శక పాలన అందిస్తామనితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అనంతరం ఎర్రగుంట తండాలో సీసీ రోడ్ల నిర్మాణం రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇండ్లు రేషన్ కార్డుల రాతబడిన వారి జాబితా ఆమోదించడం కోసం గ్రామ సభ నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మదనాపురం గ్రామంలోని బాధ్యతండ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోడ సక్రు అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే గారు స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండలం పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, వార్డ్ నెంబర్లు, యూత్ నాయకులు,,కార్యకర్తలు, లబ్ధిదారులు,అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం ఇవ్వాలి




సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్

కేసముద్రం,జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలను బుధవారం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ సందర్శించారు.అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి జయరాజు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వాలు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు.కొన్ని పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయట చెట్ల క్రిందనే విద్యార్థులకు వంటలు వండి పెడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో మేలు చేకూరు తుందని అన్నారు.ఐతే మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతనాలు లేక బయట అప్పులు తెచ్చుకుంటు న్నారని, బిల్లులు రాక ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. వంటగదులు లేని పాఠశాలలో వెంటనే వంట గదులు నిర్మించాలని, కోడిగుడ్లు ,వంట గ్యాస్ ప్రభుత్వమే సప్లై చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చినట్లయితే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి సంవత్సరం అయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని,ప్రతి నెల నెల బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జయరాజ్ కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్మాల నళిని,రమ ,యాదమ్మ, ఐలమ్మ,శోభ,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రజా ప్రభుత్వం

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం



హసన్పర్తి, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య).కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తిరుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి, ముచ్చర్ల, పలివెల్పుల, ఎర్రగట్టు, భైరాన్ పల్లి, అర్వపల్లి, వంగపహాడ్ గ్రామాలలో సుమారు 3కోట్ల 31 లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టే రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు గ్రామ సభలను నిర్వహించారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..డివిజన్ లలో ప్రతి కాలనీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మంజూరు చేసిన పనులను నిర్ణత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమన్నారు. ఈ నెల 26 నుంచి 4 సంక్షేమ పథకాలలుఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగళి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వరుణగంటి అరుణ, టాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, నాయకులు దేవరకొండ అనిల్, నేదరబోయిన రవి, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం : దొంతి





నర్సంపేట, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో నేడు నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారనీ మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గుట్టలకు, కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా సాగు చేసే భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12000/- ఇవ్వబోతున్నాము అన్నారు.మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా కోనసాగుతాయనీ,ఈ జనవరి 26 న కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్ ముందు మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 లకే ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఎన్ఆర్ కెఎస్ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై మహాధర్నా



వరంగల్ ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై జరుగుతున్న మోసాన్ని అరికట్టడానికి ఫిబ్రవరి మూడో తారీకున అంజయ్య భవన్ లేబర్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను ఏర్పాటు చేయడం జరిగిందని బి ఎన్ ఆర్ కే ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువ రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా బిఎన్ఆర్ కెఎస్ కార్యాలయంలో మహాధర్నా కు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కార్మిక నాయకులతో కలిసి అవిష్కరించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ లేబర్ ఆఫీసులో నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని బ్రోకర్లదే చెప్పింది వేదం అన్నట్టుగా అధికారులు వారి పనులు చేస్తున్నారు. లేబర్ ఆఫీసు కు కార్డ్ ల కోసం వెళ్లిన,ఇన్సూరెన్స్ క్లైమ్ ల కోసం వెళ్ళిన నిజమైన కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు.50 సంవత్సరాల నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మొరపెట్టుకున్న ఏ ప్రభుత్వాలు చేయడం లేదని,కనీసం లేబర్ శాఖకు సంబంధించిన అధికారులు పెడ చెవిన పెడుతున్నారని అన్నారు. ఈ కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో ఈ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని కామల్ల ఐలన్న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలపై లేబర్ ఆఫీస్ ముందు ధర్నా చేబడుతున్నారని అన్నారు. జిల్లాలోని కార్మికులు తరలిరావాలని చిలువేర రాజేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగినేని కృష్ణ,పెయింటింగ్ యూనియన్ నాయకులు సయ్యద్ సుల్తాన్ సాదిక్, మొహమ్మద్ గౌస్ గద్దల యాదగిరి,బద్రి,ఐలయ్య పొన్నం రాజు, బూర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల జాబితాలో నాపేరేది..!

## ఆందోళనల మధ్య కొనసాగుతున్న గ్రామసభలు

## అధికారులను నిలదీస్తున్న ప్రజలు



భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేవంటూ.. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభలు ఆందోళనల మధ్య కొనసాగాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రెండవ రోజు చంటయ్య పల్లి, ధర్మారం, గట్లనర్సింగాపూర్, కొత్తపల్లి, ముల్కనూర్, రంగయ్యపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నా, అధికారుల నిర్లక్ష్య ధోరణితో లబ్ధిదారుల జాబితా లో తమ పేరు లేదంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే చేసేటప్పుడు ఇల్లు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఎవరెవరికి ఉన్నాయో సరిగా సర్వే చేయకుండా తప్పుల తడక గ్రామసభల్లో వినిపించడంపై ఆశ్చర్యపోయారు. అనర్హులను లబ్ధిదారుల లిస్టులో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా విధులు నిర్వహించారంటూ అధికారులను నిలదీశారు. ఇంకెన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసలైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారు మరొకసారి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అధికారులు సెలవిచ్చారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు, ఏఈఓ కమలహాసన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ రావుల సరిత

### గత ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



పరకాల రూరల్ జనవరి 22 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో గత ప్రభుత్వంలో మంజూరై ఇండ్లు కట్టుకున్న గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మొదటి జాబితాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నడికుడ మండలం రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రావుల సరిత గ్రామ సభకు ముఖ్యఅతిథిగా గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావుల సరిత మాట్లాడుతూ గత ప్రభుత్వం లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకోవాలని పత్రాలు అందజేయడం జరిగిందని నిరుపేదలైన వారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యాయని గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులు పూర్తి చేసుకోవడం జరిగిందని పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మొదటి జాబితాలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి లబ్ధి చేకూర్చాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి విన్నవించుకోవడం జరిగిందని అన్నారు

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తాం కలెక్టర్ సత్య శారద





పర్వతగిరి(జనవరి 22) సూర్య న్యూస్ పర్వతగిరి మండల కేంద్రాల్లో గోపనపల్లి గ్రామంలో నిర్వహించబడిన గ్రామసభలో కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించే విధంగా చూడడమే తమ కర్తవ్యం అని చెప్పారు. అధికారులను నిష్పక్షపాతంగా అర్హులకు అందే విధంగా చూడాలని సూచించారు. గ్రామస్తులు సబ్ స్టేషన్ కావాలని వినతి పత్రం ద్వారా కోరినారు. ఆ తదుపరి దుడల మల్లికార్జున స్వామి ఆలయా దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటస్వామి ఎస్సై ప్రవీణ్ కుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దళితుల మత స్వేచ్ఛ ను హరిస్తున్న చట్టాలను వెంటనే సవరించాలి..

### డాక్టర్ కె. బాబురావు విశ్రాంత ఐపీఎస్, సి. ఆర్ .ఐ .ఐ జాతీయ అధ్యక్షులు

### సి.ఆర్ .ఐ.ఐ. దేశవ్యాప్తంగా సేవలు అందించడం అభినంద నీయం

### మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు - బిషప్ పిల్లి కుమారస్వామి




కేసముద్రం,జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): సివిల్ రైట్స్ ఇన్షియేటివ్ ఇంటర్నేషనల్ (సి.ఆర్.ఐ.ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ క్రిస్టఫర్ డేవిడ్,బిషప్ పిల్లి కుమారస్వామి,బిషప్ మల్లెపాక తిమోతి ల ఆధ్వర్యంలో మంగళవారం మానుకోట జిల్లా కేంద్రంలోని ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరంలో జరిగిన పాస్టర్లు,లీడర్ల సమావేశంలో డాక్టర్ కె. బాబురావు (విశ్రాంత అదనపు డీజీపీ, సి.ఆర్.ఐ.ఐ జాతీయ అధ్యక్షులు) ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రైస్తవులను మత మార్పిడి వాదులుగా చిత్రీకరించి, వారిపై దాడులు చేయడం భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని,ఇది ఆర్టికల్ 21కు పూర్తిగా వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ హామీ ఇచ్చిన దేశంలో, మత మార్పిడి నిరోధక చట్టాల అమలుకు నైతికత లేదని స్పష్టం చేశారు. చర్చిలు కూల్చడం,మైనారిటీలను భయపెట్టడం,హింసించ డం వంటి ఘటనలు సమాజంలో అనిశ్చితిని సృష్టిస్తున్నాయని,ఇది ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిందని అన్నారు. దళితులకు మత స్వేచ్ఛను నిరాకరించిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయడానికి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలు, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసిన ఆయన, క్రీస్తును నమ్మిన దళితులపై అనేక వివక్షలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయపరమైన చర్యల కోసం గ్రామీణ స్థాయి నుంచి ఉద్యమ నిర్మాణం ప్రారంభమైందని, సుప్రీం కోర్టులో వ్యాజ్య మాడాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. దళితుల మత స్వేచ్ఛపై నియమించిన జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ కు విస్తృతంగా విజ్ఞాపన పత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహబూ బాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ విశ్రాంతి తీసుకొనే వయస్సు లో సైతం పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం సి.ఆర్.ఐ.ఐ ని స్థాపించి దేశవ్యాప్తంగా సేవలు అందించడం అభినంద నీయం అని అన్నారు.ఈ సమావేశంలో ఆ సంస్థ జాతీయ కార్యదర్శి ఫ్రాంక్లిన్ సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పులుగుజ్జు సురేష్, ప్రొఫెసర్ జేజే థామస్ , బిషప్ మల్లెపాక తిమోతి, ఆరికట్ల వెంకట్ రెడ్డి,జిల్లా వ్యాప్తంగా అధికసంఖ్యలో పాస్టర్లు,యువకులు పాల్గొన్నారు.

# చివరి కార్యవర్గ సమావేశం





### వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి కలిగించవద్దని అధికారుల ఆదేశం

### సంక్షేమ పథకాల అమలుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

### నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 22, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశానికి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి కలిగించద్దని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను అమలు పరచడంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అమృత్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణంలో ప్రతి వీధికి పైపులైన్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడంతోపాటు పట్టణంలో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా అధికారులు డ్రైనేజీ కల్వర్టు సిసి రోడ్ల పనులను పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కమిషనర్ జోన్న, ఆర్డీవో ఉమాదేవి, చైర్ పర్సన్, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో రైతుల నిరసన





### రూ .2 లక్షల రుణమాఫీ చేయాలంటూ నినాదాలు

భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బుధవారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో పలువురు రైతులు తమకు రూ .2 లక్షల రుణమాఫీ కాలేదంటూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పిన మాటలు కూడా ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. రోజురోజుకు వడ్డీలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే రూ .2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు వారిని గ్రామసభ నుంచి బయటకు పంపించారు

# అన్నదమ్ముల మధ్య భూ వివాదం





### భూ వివాదంలో తమ్ముడి వేధింపులు

### కేసుల పేరుతో బెదిరిస్తున్నారని అన్న ఆవేదన

భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):తండ్రి నుండి సంక్రమించిన భూమి తమ్ముడు పట్టా చేసుకుని, అడిగితే పెద్దమనుషులతో కలిసి బెదిరిస్తున్నాడని అన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన బాధితుడు తౌర్రి కొంరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తండ్రి సాయిలుకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. కాగా కొంరయ్య, గట్టయ్య ఇద్దరు అన్నదమ్ముల మధ్య భూ వివాదం నడుస్తుంది. తండ్రి సాయిలు 2006 లో చనిపోగా కొంత భూమి అన్న కొంరయ్య కు రావలసి ఉంది. అతన్ని కాదని తమ్ముడు గట్టయ్య 2023లో సదరు భూమిని పట్టా చేసుకున్నాడు. అడిగితే పెద్దమనుషులతో కలిసిన బెదిరింపులకు పాల్పడుతున్నాడని వాపోయాడు. గత డిసెంబర్ 13న తనను చంపేందుకు మోటారు స్టాటర్ డబ్బాకు కరెంటు షాక్ తగిలేలా పెట్టారని అన్నారు. తాను అదే రోజు ములుకనూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పుడు తనకు తెలియకుండా తన భూమిలో పెద్దమనుషులతో కలిసి కొలతలు వేస్తుంటే అడిగితే కేసులు పెట్టి, వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. న్యాయం చేయాల్సిన వారే తనకు అన్యాయం చేస్తున్నారని మనోవేదనతో మంగళవారం రాత్రి పురుగుల మందు డబ్బాతో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకుందామని వెళ్లినట్లు చెప్పాడు. గ్రామానికి చెందిన కొందరు నన్ను అడ్డుకుని నన్ను బతికించారని తెలిపాడు. భూ వివాదంలో పలు రకాలుగా బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తుల నుండి తనను రక్షించాలని వేడుకుంటున్నాడు. ఈ విషయంపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు కొమురయ్య తెలిపారు.

## అర్హులకే ప్రభుత్వ పథకాలు










తరిగొప్పుల జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల మండలంలోని బొంతగట్టు నాగారం, కొత్త తండా , మరియాపూర్, బొజ్యాతండ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా గురువారం రోజున ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ సమావేశం ఎర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా నాలుగు పథకాలైన కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను గ్రామస్థాయిలో అమలుపరచి గ్రామంలోని అర్హులైన జాబితా గ్రామ సభలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ తహసిల్దార్ నాగేశ్వర చారి రెవెన్యు అధికారి రావిందర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి సొంటెక్క రాజు యాదవ్ మమత మీ దగ్గర కార్యదర్శులు ఉపాధి హామీ టీఏ మహేష్, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి %ూజుూ% రేష్మా ,%ూచీవీ% అన్నపూర్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు మహిళా మండలి సభ్యులు రైతు విభాగం సభ్యులు మహిళా మండలి సభ్యులు యూత్ విభాగం సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





### నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

### మేయర్ తో కలిసి వార్డు సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే

వరంగల్ ప్రతినిధి జనవరి 22 మేజర్ న్యూస్ (సూర్య)పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని కుంటి భద్రయ్య గుడి వద్ద ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై నగర మేయర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మానిఫెస్టో లో ఇచ్చిన హామీల మేరకు ఆరు పథకాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.కొన్ని సంవత్సరాల నుండి జారీ చేయని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు.అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహిస్తున్నమనీ తెలిపారు.ఇది నిరంతర ప్రక్రియ అని దరఖాస్తు చేసుకొనని లబ్ధిదారుల ఎమ్మార్వో కార్యాలయాల్లో గాని మున్సిపల్ కార్యాలయంలో గాని దరఖాస్తులు సమర్పించవచ్చని అన్నారు. అర్హులైన వారిని దశలవారీగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు స్లమ్ ప్రాంతాల పైన ప్రత్యేక దృష్టి సారించి అవసరాలను గుర్తించి సమస్యలను తన దృష్టికి గాని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. త్వరలో నియోజక వర్గం లోని ప్రతి డివిజన్ లలో క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి అధికారులతో కలిసి చేపట్టాల్సిన అభివృద్ధికి కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సుధీర్ఘ కాలం అమలుకు నోచుకోని ఇందిరమ్మ ఇళ్ల రేషన్ కార్డ్ ల జారీ కి వార్డు సభల నిర్వహణకు చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.రేషన్ కార్డుల జారీ,సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఏలాంటి అపోహలను నమ్మవద్దని,రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కి సంబంధించిన రూ.173 కోట్ల స్టాంపు డ్యూటీ చెల్లించడం వల్ల అట్టి నిధులను రాష్ట్ర ప్రభుత్వం నగరం లో వివిధ అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి ఉపయోగిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాం లో చేపట్టిన అభివృద్ధి పనులకు చెందిన పెండింగ్ బకాయి లు రూ.187 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని మేయర్ గుర్తు చేశారు.ఈ సందర్భం గా వివిధ పథకాల కోసం ప్రజలు అందజేసిన దరఖాస్తులను ఎమ్మెల్యే ,మేయర్ లు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పూర్ణ ,మాజీ కౌన్సిలర్ బుద్ధ జగన్మద్ర శ్రీనివాస్,ఎం డి ఫ్యూరాన్ ,కొలిపాక పద్మ ఎస్ డి రఫీక్,తహసీల్దార్ ఇక్బాల్ ,టి ఎం సి రమేష్, ఆర్ ఐ లు విజయ్,గిరి బాబు,లింగ మూర్తి,ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి





**చిన్న పెండ్యాల గ్రామంలో**
**సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం**
**రెండు కోట్లతో చెక్ డ్యామ్ నిర్మించి సాగునీరు అందిస్తున్నాం**
**గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది**
**మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్(చిల్పూర్), జనవరి22,మేజర్ న్యూస్(సూర్య):అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అందుకే గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారంజనగామ జిల్లాచిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులవద్దకు వెళ్లి మీరు దేనికి దరఖాస్తు చేసుకున్నారు. లిస్ట్ లో పేరు వచ్చిందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. లిస్ట్లో పేరు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించడం జరుగుతుందని అలాగే భూమి లేని, ఉపాధి హామీ పనులకు వెళ్లే నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల రేషన్ కార్డులు, 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇల్లు అందించనుందని ఇంకా ఎక్కువైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామ సభలలో నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామస్తులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్నపెండ్యాల గ్రామం జాతీయ రహదారికి అనుకోని ఉన్నందున త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామానికి సాగు నీరు అందించేందుకు 2కోట్ల చెక్ డ్యామ్ నిర్మించి సాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. చిన్నపెండ్యాల నుండి పెద్దపెండ్యాల రోడ్డుకు త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. చిన్న పెండ్యాల గ్రామంలో 4లైన్ల రహదారి నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామం మొదటి నుండి రాజకీయంగా అండగా ఉంటుందని చిన్నపెండ్యాల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీవో నాగపురి స్వరూప, ఆర్డీవో డి ఎస్ వెంకన్న , తహసీల్దార్ సరస్వతి, మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయాల్సిందే..!



**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**
**మండలానికి చేరిన బీసీ ఆజాది సైకిల్ యాత్ర**
**ఫిబ్రవరి 2న వరంగల్ బీసీ యుద్ధభేరి సభ**
**బత్తుల సిద్దేశ్వర్ పటేల్**

భీమదేవరపల్లి, జనవరి 22(మేజర్ న్యూస్ సూర్య):బీసీలకు కొలువులు రావాలంటే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్ అన్నారు. ఈనెల 19న జనగాం జిల్లా ఖిలాషాపూర్ లో ప్రారంభమైన బిసి ఆజాది సైకిల్ యాత్ర బుధవారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకులు సిద్దేశ్వర్ మీడియాతో మాట్లాడారు. బీసీలు ఉద్యమించాలని, బీసీల రాజకీయ చైతన్యం కోసం సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 6 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతుంటే,60 శాతం ఉన్న బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు ఎంత అని ప్రశ్నించారు. గ్రామస్థాయి నుండి పార్లమెంట్ దాకా బీసీలకు దక్కాల్సిన న్యాయమైన వాటాను వారికి దక్కేవరకు ఉద్యమం ఆపేది లేదని అన్నారు. సామాజిక సమీకరణతో రాజ్యాధికారం దక్కుతుందని, బీసీలు చైతన్యవంతం కావాలని, నిజమైన ప్రతినిధిని ఎన్నుకోకపోతే బానిసత్వమే మిగులుతుందన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీలం అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని, యాచించే స్థాయి నుంచి పాలించే స్థాయికి రావాలని ఆ పాలన కోసం బీసీలను చట్టసభల్లో కూచోబెట్టి ఈ దేశాన్ని పాలించినప్పుడే దేశ స్థితి గతులు మారతాయని అన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే బీసీ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని, ఈ సభకు బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కొంగర నరహరి, బాపర్తి కుమార్, విజయ్ కుమార్, చంద్రన్న, సతీష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.